Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03
నెల్లూరు, 09.05.2014, శుక్రవారం సంపుటి : 33 సంచిక : 49 పేజీలు : 12, వెల : ₹ 5




# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com



• సీమాంధ్రలో సానుభూతి పవనాలు



# రాజ్యం రాజన్న వైపే...!

* ఆరోగ్యశ్రీ, ఫీజ్‌రీయంబర్స్‌మెంట్, వృద్ధాప్యపింఛన్లు, 108, 104లను ప్రజలు మరువలేమంటున్నారు.
* వై.యస్. అందించిన సంక్షేమ ఫలాలకు ప్రతిఫలమిచ్చామని చెప్తున్నారు.
* కొన్ని వర్గాలు, వర్ణాలు తప్ప జనమంతా జగన్ వైపేనంటున్నారు.
* గెలుపు ఓటములపై ఎవరి ధీమాలో వారున్నారు.

మండు వేసవిలో భీభత్సమైన తుఫాన్.... భారీ వర్షాలు... అయితే ఈ తుఫాన్ సముద్రంలో పుట్టింది కాదు. జన సంద్రంలో నుండి పుట్టింది. ఈ వర్షాలు ఆకాశం నుండి కురుస్తున్నవి కావు. జనాలు కురిపించిన ఓట్ల వర్షాలు. తుఫాన్ 120కిలోమీటర్ల వేగంతో తోలితే ఇళ్లు, ఊళ్లు కొట్టుకుపోతాయి. జగన్ ఫ్యాన్ గాలి కూడా అదే వేగంతో తోలింది. ఆ ఫ్యాన్ గాలికి సీమాంధ్రలో తెలుగుదేశం, కాంగ్రెస్‌పార్టీల కొంపలు గల్లంతుకానున్నాయి.

ఈ నెల 16వ తేదీన ఓ అద్భుతం జరగబోతోంది. దేశమంతా జనం నరేంద్ర మోడీ ప్రభంజనాన్ని చూడబోతుంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఆ మోడీ ప్రభంజనాన్ని నీరుగార్చిన వై.యస్.జగన్మోహన్‌రెడ్డి జన ప్రభంజనాన్ని చూడబోతున్నారు. ఇది వాస్తవం. మోడీని మించిన జగన్ హవా సీమాంధ్రలో పనిచేసింది. రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడ్డ 13జిల్లాల సీమాంధ్ర అనే ఆంధ్రప్రదేశ్‌లో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాన్ని (మిగతా 10వ పేజీలో)

## అటు ఇటుగా...
# నెల్లూరు క్లీన్‌స్వీప్?

జగన్ గాలి జిల్లాలోని 10అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొట్టొచ్చినట్లు కనిపించింది. గట్టిపోటీ జరుగుతుందనుకున్న 4నియోజకవర్గాలలో సైతం పోలింగ్‌రోజున ఫ్యాన్ స్పీడ్ కనిపించింది. జిల్లాలోని 10అసెంబ్లీ స్థానాలలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు విజయం సాధించనున్నారని సమాచారం.

నెల్లూరురూరల్, ఆత్మకూరు నియోజకవర్గాలలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి గౌతంరెడ్డిలు భారీ మెజార్టీతో గెలబోతున్నారు. నెల్లూరు రూరల్ వైకాపా ప్రత్యర్థి బీజేపీ కావడం ఈ నియోజకవర్గంలో భారీ మెజార్టీ రావడానికి కారణమైంది. అలాగే ఆత్మకూరులో తెలుగుదేశం అభ్యర్థి బలహీనుడు కావడం, కాంగ్రెస్ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పెద్దగా ప్రభావం (మిగతా 10వ పేజీలో)



## కాంగ్రెస్...
# స్మాష్
## సీట్లు సున్నా

ఆంధ్రప్రదేశ్‌ను అన్యాయంగా విభజించి 13 జిల్లాల సీమాంధ్రులకు అభివృద్ధి చెందిన రాజధాని నగరాన్ని దూరం చేసి, 5కోట్ల మంది ఆంధ్రుల గుండెల్లో మంటలు పుట్టించిన కాంగ్రెస్‌పార్టీకి సీమాంధ్రులు ఈ ఎన్నికల్లో శాశ్వత సమాధి కట్టారు. కాంగ్రెస్‌పై ఓటు రూపంలో తమ కసినంతా తీర్చుకున్నారు.

రాష్ట్ర విభజన ద్వారా అటు తెలంగాణ, ఇటు సీమాంధ్రలో లబ్ది పొందాలనుకున్న కాంగ్రెస్‌కు రెండు చెంపలు పగిలేలా రెండు ప్రాంతాల ఓటర్లు తీర్పు చెప్పబోతున్నారు. (మిగతా 8వ పేజీలో)



## మేకపాటిపై అసంతృప్తి పోటు
## లోక్‌సభకు...



# భారీగా క్రాస్ ఓటు

## గెలుపెవరిదైనా తక్కువగానే మెజారిటీ

ఇంత జగన్ గాలిలో కూడా ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎవరన్నా ఓడిపోయారంటే అంతకంటే నిష్ట దరిద్రుడు ఇంకొకరు ఉండరు. అసెంబ్లీ స్థానాలన్నీ వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ గెలుచుకుని నెల్లూరు లోక్‌సభను మాత్రం తెలుగుదేశంపార్టీ గెలుస్తుందని ఎవరూ అనుకోరు. కాని నెల్లూరు లోక్‌సభ పరిధిలో ఓటింగ్ సరళిని చూస్తే వైకాపా అభ్యర్థికి క్రాస్ ఓటింగ్ ప్రమాదం పొంచి వుందనిపిస్తుంది. (మిగతా 10వ పేజీలో)

సిల్వర్‌జూబ్లీ శుభాకాంక్షలు
Sri BHARATH BUILDERS 25 Years 1989 2014 SBB BUILDING YOUR DREAMS
నిత్యం కొత్తదనంతో, మహానగరాలకు ధీటుగా నెల్లూరు నిర్మాణ రంగంలో తమ ప్రతిభను చూపిస్తున్న
శ్రీ భారత్ బిల్డర్స్
పాతికేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా యువ భవన రూపశిల్పులు
T.V.S. చలపతిరావు - A. శ్రీధర్ గార్లకు
మా హృదయపూర్వక అభినందనలు.
MTB LIFTS
VK GENERATORS
Dealers: CUMMINS POWERICA GENERATORS
M: 9160774777, 9000334117
E: mtblifts@gmail.com



# కల్యాణ వైభవం...!



ప్రముఖ ఆడిటర్ ముక్కం చంద్రమౌళి - ధనలక్ష్మిల కుమారుడు **శ్రావణ్ కుమార్ - చందన** (నెల్లూరు వాస్తవ్యులు తెలనాకుల వెంకటనారాయణ - దొరసానమ్మల కుమార్తెల వివాహం ఏప్రిల్ 25వ తేదీ నెల్లూరులోని కెజికె కల్యాణ మండపంలో వైభవంగా జరిగాయి. వధూవరులకు 'లాయర్' శుభాకాంక్షలు.



నెల్లూరు మాగుంట లే అవుట్ రెసిడెంట్స్ అసోసియేషన్ సహకార్యదర్శి వట్టిగుంట చంద్రయ్యచౌదరి - సునందల కుమారుడు **మనోజ్ - సరిత** (అరవీడు జంగాలపల్లి వాస్తవ్యులు తలచీరు వెంగయ్య - రామతులసమ్మల కుమార్తెల కల్యాణం ఏప్రిల్ 25వ తేదీ నెల్లూరులోని సిపిఆర్ కల్యాణ మండపం నందు ఘనంగా జరిగింది. కొత్త జంటకు 'లాయర్' శుభదీవెనలు.



అల్లూరు మండలం ఇందుపూరు గ్రామవాస్తవ్యులు చతుర్వేదుల శ్రీనివాసశర్మ - పద్మావతిల కుమారుడు **నాగార్జున - లక్ష్మీస్వరూప** (పేరుభోట్ల పెంచలయ్యశర్మ - ఆదిలక్ష్మిల కుమార్తెల కల్యాణం ఏప్రిల్ 24వ తేదీ గూడూరులోని టిటిడి కల్యాణ మండపంలో జరిగింది. నూతన దంపతులకు 'లాయర్' శుభాశీస్సులు.



డిప్యూటీ తహశీల్దార్ మద్దాల సుబ్రహ్మణ్యం - సుహృల్లతల కుమారుడు **డా॥ సుప్రదీప్ - డా॥ వెంకటనాగస్వర్ణ** (వైజాగ్ వాస్తవ్యులు యెల్లేటి అప్పారావు) - వెంకటలక్ష్మిల కుమార్తెల పరిణయం ఈ నెల 2వ తేదీ అన్నవరంలోని రాఘవేంద్ర రెసిడెన్సీ నందు జరిగింది. నూతన వధూవరులకు 'లాయర్' అభినందనలు.

# సమర్థవంతంగా నడిపారు



***ఎన్నికలంటే రాజకీయపార్టీలకు చెలగాటం... అభ్యర్థులకు ప్రతిష్ఠాత్మకం... అధికారులకు మాత్రం ప్రాణసంకటం. గెలుపు కోసం రాజకీయపార్టీల అభ్యర్థులు పోరాడుతారు. ఎన్నికలను సమర్థవంతంగా శాంతియుతంగా ముగించేందుకు అధికారులు పోరాడుతారు.***

జిల్లాలో అన్నిరకాల ఎన్నికలను కూడా సమర్థవంతంగా, శాంతియుతంగా నిర్వహించడంలో జిల్లా అధికార యంత్రాంగం పూర్తిగా విజయవంతమైందనే చెప్పవచ్చు. ఎన్నికల నిర్వహణ అధికార యంత్రాంగానికి అగ్నిపరీక్షలనుకోవచ్చు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం రెండు నెలల కాలంలో నాలుగు రకాల ఎన్నికలను నిర్వహించాల్సి వచ్చింది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు నిర్ణీతకాలం ప్రకారం ముందుగానే ఊహించినా మున్సిపల్, పంచాయితీరాజ్ ఎన్నికలను మాత్రం ఎవరూ ఊహించలేకపోయారు. మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను ప్రభుత్వం వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ వచ్చింది. ఇక ఈ ప్రభుత్వంలో ఈ ఎన్నికలు జరుగవనుకున్న తరుణంలో సుప్రీంకోర్టు అనూహ్యంగా సార్వత్రిక ఎన్నికలకు ముందే మున్సిపల్, పంచాయితీరాజ్ ఎన్నికలను నిర్వహించాలని ఆదేశించింది. దీంతో అధికార యంత్రాంగానికి పీకలదాకా పనయ్యింది. కంటికి కునుకు లేకుండా పరుగులు తీయాల్సి వచ్చింది.

రెండు నెలలుగా జిల్లాలో ఎన్నికల వాతావరణమే. ముందు మున్సిపల్ ఎన్నికలు... నెల్లూరు కార్పొరేషన్, వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేట, గూడూరు, కావలి, ఆత్మకూరు మున్సిపాల్టీలకు ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. మున్సిపాల్టీలు, వార్డుల రిజర్వేషన్లు, ఓటర్ల జాబితాలు సిద్ధం చేయడంలో అధికార యంత్రాంగం యుద్ధం చేయాల్సి వచ్చింది. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా ముగించుకుని మళ్ళీ వెనువెంటనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు పరుగులు తీయాల్సి వచ్చింది. వీటికి నామినేషన్లు తీసుకోవడం, అభ్యర్థులను ప్రకటించడం, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, బందోబస్తు చూడడం... ఈ ప్రక్రియ అంతా సాగించి ఎన్నికలు ముగించారు. మున్సిపల్, పంచాయితీరాజ్ ఎన్నికల ఫలితాలను కోర్టు వాయిదా వేయబట్టి సరిపోయిందిగాని లేదంటే అధికారయంత్రాంగం దాని కోసం మళ్లీ కుస్తీ పట్టాల్సి వచ్చేది. పంచాయితీరాజ్ ఎన్నికలు కాగానే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమయ్యారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణను విజయవంతంగా ముగించడం కోసం జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్, జాయింట్‌కలెక్టర్ రేఖారాణి, ఎస్పీ నవదీప్‌సింగ్ గ్రేవాల్ ప్రత్యేక కృషి చేసారు. ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.

ఎన్నికల్లో ధనం, మద్యం ప్రవాహాన్ని అరికట్టడానికి పటిష్టంగానే నిఘా ఏర్పాట్లు చేసారు. ఎన్నికల ప్రచారంలో ఒకేసారి నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్, కిరణ్‌కుమార్‌రెడ్డి లాంటి ప్రముఖులు జిల్లాకు వచ్చినా ఎటువంటి లోపాలు తలెత్తకుండా పటిష్టంగా భద్రతా చర్యలు చేపట్టారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయసంఘటనలకు తావులేకుండా గట్టి చర్యలు చేపట్టారు. ముఖ్యంగా జిల్లా అధికారయంత్రాంగం ఏ పార్టీకి కూడా అనుకూలంగా వ్యవహరించిందనే పేరు రాకుండా పనిచేసారు. దాదాపు రెండు నెలలుగా ఇతర అధికారిక కార్యక్రమాలన్నీ పక్కనపెట్టి ఎన్నికలను సమర్థవంతంగా శాంతియుతంగా ముగించడం కోసం జిల్లా అధికారయంత్రాంగం పెద్ద యజ్ఞమే చేసిందనుకోవచ్చు.

## ముగిసిన ఎన్నికల పోరు...

# మొదలైన పందేల జోరు

### వందలకోట్లు దాటుతున్న పందేలు

ఎన్నికల వ్యయం మూడు రకాలుగా ఉంటుంది. మొదటిదొచ్చి ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం చేసే ఖర్చు. ఇది వందలకోట్లలోనే ఉంటుంది. ఇది అధికారిక వ్యయం. లెక్కా పక్కా వుంటుంది. ఇక రెండోది ఆయా పార్టీలు, పార్టీల అభ్యర్థులు పెట్టే ఖర్చు. ఇది అధికారికంగా కొంత, అనధికారికంగా కొండంతగా ఉంటుంది. నిబంధనల ప్రకారం పెట్టిన ఖర్చుకు, వాస్తవంగా పెట్టిన ఖర్చుకు బండకు కొండకు ఉన్నంత తేడా ఉంటుంది. ఇక మూడోది ఎన్నికల తర్వాత గెలుపోటములపై జరిగే పందేలు. ఎన్నికల్లో అభ్యర్థులు పెట్టిన ఖర్చు కంటే కూడా వారి గెలుపోటములపై పెట్టే పందేల మొత్తమే ఎక్కువుగా ఉంటుంది.

పందేలరాయుళ్లకు క్రికెట్ అనేది ప్రధానపందెం సబ్జెక్ట్. ప్రతి ఏడాది ఐపిఎల్ సీజన్‌తో పాటు వివిధ దేశాలతో వన్డే, టెస్ట్ సిరీస్‌లు జరుగుతూనే వుంటాయి. క్రికెట్ మ్యాచ్‌లపై వందలకోట్ల పందేలు జరుగుతుంటాయి. ఇప్పుడు క్రికెట్ మీదకంటే కూడా ఎన్నికల్లో గెలుపోటముల మీద ఎక్కువుగా పందేలు జరుగుతుండడం విశేషం. ఇటీవలే మున్సిపాలిటీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరిగాయి. నెల్లూరు కార్పొరేషన్‌లో ఏ పార్టీకి ఎన్ని డివిజన్లు వస్తాయనే దాని మీద భారీగా పందేలు కాసారు. అలాగే కొన్ని ప్రతిష్టాత్మకమైన డివిజన్ల ఫలితాల మీద కూడా కోట్ల రూపాయల్లో పందేలు జరిగాయి. జడ్పీ ఎన్నికల్లో కూడా ఏ పార్టీకి ఎన్నెన్ని జడ్పీటీసీలు వస్తాయనేదానిపై పెద్దమొత్తాలలోనే పందేలు కట్టిఉన్నారు.

కాగా ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలు కూడా ముగిసాయి. ఈ ఎన్నికల్లో అభ్యర్థులు పెట్టిన వ్యయం కంటే కూడా వారి గెలుపోటముల మీద పెడుతున్న



పందేలే కోట్లలో ఉంటున్నాయి. రాష్ట్రంలో ఎవరు ప్రభుత్వం ఏర్పాటు చేస్తారనేదానిపై భారీగా పందేలు కాసారు. జగన్, చంద్రబాబులలో ఎవరు ముఖ్యమంత్రి అవుతారనేదానిపై ఎక్కువుగా పందేలు కాసారు. అలాగే కొందరు వైకాపాకు 100కుపైగా సీట్లు వస్తాయని, ఇంకొందరు రావనేదాని మీద పందేలు పెట్టారు. ఏ పార్టీకి ఎక్కువ లోక్‌సభ సీట్లు వస్తాయనేదానిపైనే పందేలు జరిగాయి.

నెల్లూరుజిల్లాలో అయితే నెల్లూరు పార్లమెంటులో ఆదాల, మేకపాటి గెలుపుపై ఎక్కువ మొత్తంలో పందేలు కాసారు. ఇక జిల్లాలో మెజార్టీ సీట్లు ఏ పార్టీకొస్తాయనే దానిపై పందేలు సాగాయి. వైకాపా నాయకులు, కార్యకర్తలయితే సర్వేపల్లి, నెల్లూరురూరల్ నియోజకవర్గాల మీద ఉత్సాహంగా పందేలు కాసారు. మీ పార్టీ గెలిస్తే రూపాయికి ఐదురూపాయలిస్తామంటూ ప్రత్యర్థులను పందేలకు ఆహ్వానించారు. వైకాపా, తెలుగుదేశం హోరాహోరీగా తలపడ్డ నెల్లూరునగరం, కావలి, ఉదయగిరి, కోవూరు నియోజకవర్గాల మీద మాత్రం పందేలు విపరీతంగా కట్టారు. ఈనెల 16న మధ్యాహ్నానికల్లా ఎన్నికల విజేతలెవరో, పందేల విజేతలెవరో తేలిపోనుంది.

# ఉత్తరక్రియలు



జననం
09.09.1964

మరణం
06.05.2014

మా ఇంటి ఆశాదీపం

## జక్కా రామ్‌మోహన్‌రెడ్డి

తే. 06.05.2014ది మంగళవారం పరమపదించారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం.

నాన్న : జక్కా కోదండరామిరెడ్డి, మాజీ శాసనసభ్యులు

అమ్మ : జక్కా సులోచనమ్మ

భార్య : జక్కా వినుజరెడ్డి కుమార్తె : జక్కా రిధిరెడ్డి కుమారుడు : జక్కా మనవ్‌రెడ్డి

తమ్ముడు : జక్కా జనార్ధన్‌రెడ్డి

మరదలు : జక్కా స్మితరెడ్డి

తమ్ముని కుమారుడు : జక్కా కోదండ శ్రీవత్స

చెల్లెలు : పద్మజ

బావ : ఎ.బి.వి.రమణారెడ్డి

చెల్లెలి కుమార్తెలు : ప్రియదర్శిని వెంకట్, యామిని వెంకట్

**ఉత్తరక్రియలు:** వారి ఉత్తరక్రియలు తే.14.05.2014ది బుధవారం ఉదయం 11గంటలకు నెల్లూరు దర్గామిట్టలోని శ్రీ కస్తూరిదేవి గార్డెన్స్ నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది.




## అభివృద్ధిపైనే దృష్టి

ఇంకొద్ది రోజుల్లోనే రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. సీఎంగా జగన్ రావచ్చు... చంద్ర బాబు కావచ్చు. ఎవరొచ్చినా అభి వృద్ధిపైనే ప్రధానంగా దృష్టి పెట్టాలి. ఉన్న ధనమంతా కేవలం రాజధాని అభివృద్ధి కోసమే ఖర్చు చేయకుండా అన్ని జిల్లాలు అభివృద్ధి చెందేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి.

చెరువుపల్లి నాగిరెడ్డి, బొమ్మసముద్రం.

## తిక్క కల్యాణ్

'నాక్కొంచెం తిక్కుంది, దానికో లెక్కుంది' అన్న పవన్ కల్యాణ్ తన తిక్కకు లెక్కలేకుండా చేసుకు న్నాడు. తెలంగాణలో ఏమో వాళ్లకు భజన చేసాడు, సీమాంధ్రలో ఏమో తెలంగాణ ఇచ్చాడని కాంగ్రెస్‌ను తిట్టాడు. ఆయన సభలో మాట్లాడే టప్పుడు ఎందుకు ఆవేశ పడుతు న్నాడో అర్థం కాదు. ఆయన ప్రచారం వల్ల చంద్రబాబుకు ఒరి గిందేమీ లేదు.

జి.కె.శ్రీహరి, నెల్లూరు.

## బ్యారేజీ పూర్తి చేయాలి

నెల్లూరు వద్ద పెన్నానదిపై నిర్మి స్తున్న బ్యారేజీ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. కాంట్రాక్టర్లు వేగంగా దీని పనులు చేయడం లేదు. కొత్త ప్రభుత్వం, కొత్త ప్రజాప్రతినిధులు రాబోతున్నారు. వారన్నా జోక్యం చేసుకుని ఈ బ్యారేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.

తోట వాసుదేవనాయుడు, రంగనాయకులపేట, నెల్లూరు.

## దాడులు అన్యాయం

మే7న రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పోలింగ్‌లో కొన్ని కేంద్రాల్లో వైసిపి కార్యకర్తలు టీడీపీ కార్యకర్తలపై దాడులు చేయడం దారుణం. ఈ దాడుల్లో అగ్రనేతల ప్రమేయం లేక పోయినా ఆ ప్రభావం ఓటింగ్‌పై పడింది. అది వైసీపీకే నష్టం చేకూ ర్చింది. అలాగే కొన్ని కేంద్రాల్లో టీడీపీ కార్యకర్తలు కూడా వైసీపీ వారిపై దాడులకు దిగారు. ఇప్పుడు ఎవరి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందో తెలీదు, ఇవ్వడే ఇలావుంటే రేపు అధికారంలోకి వస్తే పరిస్థితి ఎలా వుంటుందో ఊహించుకోవచ్చు.

ఐ.భవ్య, నెల్లూరు.

# 'ప్రభా'తం

ఈరోజు ప్రపంచమే భారత్ వైపు చూస్తుంది. ఇక్కడ ఏర్పడబోయే తదుపరి ప్రభుత్వం కోసం ఆసక్తిగా గమనిస్తుంది. ఈ దేశాన్ని పరిపాలించబోయే ప్రధాని ఎవరా అని ఎదురుచూస్తుంది. అవును... ప్రపంచంలోనే అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత అంతటి ప్రాధాన్యత ఉండేది భారత పార్లమెంటుకే! అమెరికా అధ్యక్షుడిగా ఎవరు వస్తారా అని ప్రపంచం ఎంతగా ఎదురుచూస్తుందో, భారత ప్రధాని కోసం కూడా అంతే ఎదురుచూస్తుంది. ఎందుకంటే అగ్రగామిగా ఈ ప్రపంచానికి అమెరికా అగ్రరాజ్యమే అయినా ప్రజాస్వామ్య వ్యవస్థకు పెద్దదిక్కు మాత్రం భారతదేశమే. ప్రపంచంలోనే అతిపెద్ద పార్లమెంట్ వ్యవస్థే కాదు, అతిపెద్ద ప్రజాస్వామిక దేశం కూడా భారత్.

ప్రపంచంలోని పలు అగ్రదేశాలు ఈరోజు భారత్‌తో వాణిజ్య సంబంధాలను కోరుకుంటున్నాయి. ప్రపంచంలో పెద్ద మార్కెట్ భారత్. కాబట్టి భారత్‌తో వ్యాపార సంబంధాలు ఆ దేశాలకు అవసరం. అలాగే ఆసియా ఖండంలోని దేశాలు కూడా ఇక్కడ జరిగే రాజకీయ మార్పులను నిశితంగా గమనిస్తుంటాయి. కేంద్రంలో అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలను బట్టి ఆసియాలోని ఇతర దేశాలతో భారత్ సంబంధాలు ఆధారపడి ఉంటాయి.

భారత్‌లో 16వ సార్వత్రిక ఎన్నికల అంకం తుది దశకు చేరింది. మొత్తం ఏడు దశల్లో దేశంలోని 543లోక్‌సభ స్థానాలకు, 4రాష్ట్రాలలో అసెంబ్లీలకు ఎన్నికల షెడ్యూల్‌ను నిర్ణయించగా, ఇప్పటికే 8దశల ఎన్నికలు పూర్త య్యాయి. దాదాపు నూటికి 83శాతం ఫలితాలు ఈవీఎంలలో నిక్షిప్తమైనట్లే. భారత్‌లో ఎన్నికల ప్రక్రియ అతిపెద్ద ప్రహసనం. అమెరికాలో సుదీర్ఘ కాలంపాటు ఎన్నికల ప్రక్రియ నడిచినా మనంత తలనొప్పులు వారికుండవు. అక్కడ ఎన్నికల ప్రక్రియ అంతా కూడా క్రమశిక్షణతో శాంతియుతంగా జరుగుతుంది. అమెరికాలో మహా అంటే 25కోట్లమంది ఓటర్లు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటారు. కాని భారత్‌లో అంతకు నాలుగింతలమంది ఎన్నికల ప్రక్రియలో పాలుపంచుకోవాలి. అదీగాక గత రెండుదశాబ్దాలుగా భారత ఎన్నికల విధానం వికృతరూపం సంత రించుకుంటూ వస్తుంది. ఇక్కడ ఎన్నికలంటే ధనం, మద్యం, కులం, మతం, వ్యక్తిగత ప్రలోభాలే ప్రధానంగా ప్రభావం చూపుతుంటాయి. ఇక హింస అనేది సర్వసాధారణం, కొట్టుకోవడం, చంపడం సర్వసాధారణం. ఇంత పెద్ద దేశంలో ఎన్నికల ప్రక్రియను సజావుగా ముగించడమనేది ఎన్నికల కమీషన్‌కు పెద్ద సవాలే!

భారత ఎన్నికల సంఘం ఈసారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించింది. ఓటర్లపై ప్రలోభాలను అరికట్టడానికి శక్తివంచన లేకుండా కృషి చేసింది. అయితే క్షేత్రస్థాయిలో కొంతవరకు ధన ప్రభావం పనిచేసింది. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచడం కోసం ఎన్నికల సంఘం తీసుకున్న చొరవ కూడా సత్ఫలితాలనిచ్చింది. ప్రతి ఒక్కరిలోనూ ఓటేయాలనే చైతన్యాన్ని తీసుకురాగలిగారు. అయితే ఎన్నికల సంఘం ఎంత ప్రచారం చేసినా నగరాలు, పట్టణాలలో మాత్రం ఆశించిన స్థాయిలో ఓటింగ్ శాతం పెరగకపోవడం విచారించాల్సిన విషయమే!

కాగా 16వ సార్వత్రిక ఎన్నికలకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడడానికి ప్రధాన కారణం బీజేపీ ప్రధాని అభ్యర్థి నరేంద్ర మోడీయే! కేవలం మోడీ అనే ఓ నాయకుడి చుట్టూనే ఈ ఎన్నికలు తిరిగాయి. నరేంద్ర మోడీని చూసి ఓట్లేయమని ఎన్డీఏ పార్టీలు అభ్యర్థించాయి. ఆ పార్టీలకు ఆయనే ప్రచారాస్త్రం. విచిత్రమేమిటంటే ప్రతిపక్షాలు కూడా నరేంద్ర మోడీ పేరునే ఎక్కువగా ప్రచారం చేసుకోవడం. అయితే ఈ పార్టీలు నరేంద్రమోడీ ప్రధాని అయితే దేశంలో మతకల్లోలాలు రేగుతాయని, ఒకవర్గం ప్రజలను అణగదొక్కుతారని ప్రజల్లో భయాందోళనలు పెంచి కొన్ని వర్గాల ప్రజల్లో ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేసారు. పదేళ్ల దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో నరేంద్ర మోడీని బూచిగా చూపి జనాలను కులాలు, మతాలు, ప్రాంతాలవారీగా చీల్చి ఓట్లు, సీట్లు కొల్లగొట్టాలనుకుందే గాని, ఈ పదేళ్లలో మేము ఈ ఘనకార్యాలు సాధించామని చెప్పుకుని ఓటడగలేకపోయింది. కాంగ్రెస్‌కు ఇంతకంటే సిగ్గుమాలిన పని ఇంకొకటి ఉండదేమో! ఈ ఎన్నికల్లో రాహుల్‌కు ప్రచార బాధ్య తలు అప్పగించినా ప్రధాని అభ్యర్థిగా ప్రకటించే సాహసం మాత్రం ఆ పార్టీ చేయలేకపోయింది. రేపు కాంగ్రెస్ ఓడిపోతే అది 10ఏళ్ల ప్రధానిగా మన్మోహన్‌సింగ్ పరిపాలనా వైఫల్యం ఖాతాలో జమపడుతుంది. పొర పాటున గెలిస్తే మాత్రం ప్రచార సారథిగా రాహుల్ ఖాతాలో జమవేసి, ఆయనకు ప్రధాని పదవిని కట్టబెడతారు.

ఇక వామపక్షాలు, కొన్ని ప్రాంతీయపార్టీలు కలిసి మూడోకూటమి కట్టి ఉన్నాయి. ఎవరికీ పూర్తి మెజార్టీ రాకూడదనేది వీరి కోరిక. ఎన్డీఏకు పూర్తి మెజార్టీ రాకపోతే కేంద్రంలో ఆ కూటమిని నిలువరించడం కోసం కాంగ్రెస్ తమకు మద్దతునిస్తుందని తృతీయ కూటమి నేతల ఆశ. ఈ ఆశతో ఈ కూటమికి చెందిన నలుగురు నాయకులు ఇప్పటికే ప్రధానిరేసులో నిలిచివున్నారు. దేశానికి మరోసారి మధ్యంతర ముప్పు రాకుండా ఉండాలంటే ఏ కూటమికీ పూర్తి మెజార్టీ రాని పరిస్థితి ఉండ కూడదనేది ప్రజల కోరిక.

ఇక ఎన్డీఏ నేతలైతే 16వ తేదీ ఫలితాలు వెలువడమే తరువాయి... పీఠం ఎక్కడం ఖాయమన్న ధీమాలో ఉన్నారు. ఎన్నికల సర్వేలు, మీడియా మోడీని పల్లకిలో ఎక్కించి ఊరేగించాయి. ఎన్డీఏకు పూర్తి మెజార్టీ వస్తుందంటూ పదేపదే చెప్పాయి. కుంభకోణాల కాంగ్రెస్ పాలనైతే ఇక ప్రజలు కోరుకోవడం లేదు. కాని కొత్తగా ఏ కూటమి వచ్చినా స్థిరమైన, దృఢమైన పాలన అందించేలా ఉండాలనేదే సగటు భారతీయుడి ఆకాంక్ష.

## చారిత్రాత్మక తీర్పు కోసం



మోడీ అనే ఓ నాయకుడి చుట్టూనే ఈ ఎన్నికలు తిరిగాయి. నరేంద్ర మోడీని చూసి ఓట్లేయమని ఎన్డీఏ పార్టీలు అభ్యర్థించాయి. ఆ పార్టీలకు ఆయనే ప్రచారాస్త్రం. విచిత్ర మేమిటంటే ప్రతిపక్షాలు కూడా నరేంద్ర మోడీ పేరునే ఎక్కువగా ప్రచారం చేసుకోవడం.

# 'అంతర్'జాతీయం

- ఛార్‌థామ్ యాత్రలో చివరి క్షేత్రమైన బద్రీనాథ్ ఆలయం 5వ తేదీ నుండి పునఃప్రారంభమైంది. తెల్లవారుజామున 4గంటలకు వేదమంత్రాలతో ఆలయం తలుపులు తెరిచారు.
- చైనాకు చెందిన ఫైంగ్యున్-3 ఉపగ్రహం భూమిని త్రీడీలో చూపుతుంది. ఇది 5వ తేదీ నుండి సేవలందించడం ప్రారంభించింది.
- అస్సాంలో ఇటీవల తీవ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన మారణ కాండలో 35మంది మరణించారు. కోక్రాఝర్, బక్సా జిల్లాల్లో అల్లరిమూకలు దాడులు జరిపాయి. ఎన్‌డిఎఫ్‌బి-ఎస్ తీవ్రవాదులు ఈ దాడులకు దిగినట్లుగా తెలుస్తుంది.
- సుప్రీంకోర్టుకు త్వరలోనే ఐదుగురు కొత్త న్యాయమూర్తులు రానున్నారు. ఇందు కోసం వివిధ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం పరిశీలిస్తుంది.
- ఎన్నికల తర్వాతే కేంద్రంలో కాంగ్రెస్, బీజేపీయేతర లౌకిక వాద ప్రత్యామ్నాయ కూటమి ఏర్పాటవుతుందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు సీతారాం ఏచూరి పేర్కొన్నారు. కలిసొచ్చే పార్టీలు ప్రధాని అభ్యర్థిపై ఎన్నికల తర్వాతే నిర్ణయం తీసుకుంటాయన్నారు.
- కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తృతీయఫ్రంట్‌కు తాము మద్దతు ఇవ్వబోమని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. ఆ పరిస్థితి రాదని కేంద్రంలో తిరిగి కాంగ్రెస్సే అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు.
- పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆపలేకపోయినా దాని ఎత్తును తగ్గించేందుకు మాత్రం తమ ప్రభుత్వం పోరాడుతుందని ఒడిసా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ చెప్పారు. యూపిఏ ప్రభుత్వం తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా ఆంధ్రాకు వత్తాసు పలుకుతుందని ఆయన ఆరోపించారు.
- నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనే తమ సిబ్బందికి దేశీయంగా తయారుచేసిన ఇన్‌సాస్ తుపాకుల స్థానంలో అత్యాధునిక ఏకె సిరీస్ తుపాకులను అందించాలని సిఆర్‌పిఎఫ్ నిర్ణయించింది. తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఇన్‌సాస్ తుపాకుల సామర్థ్యం సరిపోకపోతుండడంతో సిఆర్‌పిఎఫ్ బలగాలకు ఏకె 47, 56తుపాకులను అందజేయనున్నారు.

# వార్త వ్యాఖ్య

వార్త :- పాలనానుభవం బాబుకే! - ఆర్.కృష్ణయ్య.
వ్యాఖ్య :- **అనుభవం కాదు, ఆశయం, ఆలోచన ముఖ్యం.**

వార్త :- పిచ్చి ముదిరిన పిల్లోడు జగన్. - వాసిరెడ్డి.
వ్యాఖ్య :- **దానిని పిచ్చి అనరు... లెక్కలేని తిక్క అంటారు.**

వార్త :- ఏ పార్టీకీ స్పష్టమైన మెజార్టీ రాదు. - ప్రియాంక గాంధీ.
వ్యాఖ్య :- **మీ పనైపోయినట్లేనని ఒప్పుకుంటున్నారా?**

వార్త :- మోడీ... చరిత్ర మళ్లీ చదవండి. - సోనియా.
వ్యాఖ్య :- **ఆయన కంటే ముందు మీరు చదవాల్సివుంది.**

వార్త :- బీసీ, కాపులకు చెరో ఉపముఖ్యమంత్రి పదవి. - చంద్రబాబు.
వ్యాఖ్య :- **సీఎం పదవి కూడా ఇంకో వర్గానికిచ్చేయండి.. వాళ్ల ఓట్లూ వస్తాయి.**

వార్త :- సినిమాలు విలువలను చాటాలి. - పరిశ్రమకు రాష్ట్రపతి సూచన.
వ్యాఖ్య :- **అవును... కోట్ల రూపాయల్లో విలువను చాటుతున్నాయి.**

వార్త :- జగన్ సొమ్ము జనానిదే. - పవన్.
వ్యాఖ్య :- **మీరు రెమ్యూనరేషన్ రూపంలో తీసుకొనే సొమ్ము కూడా టిక్కెట్ల రూపంలో ప్రజలిచ్చేదే...!**

వార్త :- అవినీతి రహిత పాలనకు ఓటేయండి. - జేపీ.
వ్యాఖ్య :- **అసలు ఓటేయొద్దనేగా..!**

వార్త :- జగన్ కలలోనూ సీఎం కాలేడు. - చిరంజీవి.
వ్యాఖ్య :- **అయితే... నిజంగానే కావాలంటారా?**

వార్త :- తెదేపా, భాజపాలను గెలిపించండి. - కె.ఎ.పాల్.
వ్యాఖ్య :- **ఇంతకీ తమ పార్టేం చేసారో...!**

వార్త :- దళితులంతా ఏకమై వైకాపాను భూస్థాపితం చేయాలి. - మాలమహానాడు అధ్యక్షుడు కారెం శివాజీ.
వ్యాఖ్య :- **మీకు తెలిసినట్లు లేదే.. దళితులే ఈరోజు వైకాపా బలం.**

వార్త :- వైకాపా రౌడీల పార్టీ. - సీపీఐ నారాయణ.
వ్యాఖ్య :- **మీరు సర్టిఫికేట్లిచ్చేస్తే సరిపోతుందా?**

# కార్డియాలజిస్ట్ కావాలనుంది

## స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ విశ్వసాయి కళాశాల విద్యార్థిని రిషిత



ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో బైపీసీ విభాగంలో 989 మార్కులతో నెల్లూరు మాగుంట లే అవుట్ లోని విశ్వసాయి కళాశాల విద్యార్థిని ఎం.రిషిత రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా రిషితను విశ్వసాయి కళాశాల డైరెక్టర్లు డా॥ ఎన్.సత్యనారాయణ, జి.కృష్ణమోహన్, సిబ్బంది అభినందించారు. కళాశాల అధ్యాపక సిబ్బంది ప్రోత్సాహం, వారు ఇచ్చిన విద్యా బోధన, తన తల్లిదండ్రుల సహకారం వల్లే స్టేట్ ఫస్ట్‌ర్యాంకు సాధించగలిగానని రిషిత పేర్కొన్నారు. భవిష్యత్‌లో కార్డియాలజిస్ట్‌గా ప్రజలకు సేవలందించాలనుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు.



ఇటీవల విడుదల చేసిన జెఇఇ-మెయిన్స్ ఫలితాల్లో అర్హత సాధించిన విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న ఆ కళాశాల డైరెక్టర్లు డా॥ ఎన్.సత్యనారాయణ, జి.కృష్ణమోహన్, ఇతర అధ్యాపక సిబ్బంది

# ఓటింగ్‌లో ప్రముఖుల హుషారు

జిల్లా ఉన్నతాధికారులు, పలువురు రాజకీయ ప్రముఖులు బుధవారం తమ ఓటు హక్కును ఎంతో ఉత్సాహంగా వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్ సతీసమేతంగా దర్గామిట్ట లోని సెయింట్‌జాన్స్ స్కూల్‌లో ఓటేసారు. జాయింట్ కలెక్టర్ రేఖారాణి ఏ.సి స్టేడియంలోని పోలింగ్ కేంద్రంలో ఓటేసారు. ట్రైనీ జేసీ ఎం.డి.ఇంతియాజ్ కొండాయపాలెం గేటు వద్ద వున్న పాఠశాలలో ఓటేసారు. అలాగే మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి రంగనాయకులపేటలోని పిఎంఆర్ మున్సిపల్ స్కూల్‌లో ఓటేసారు. నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, నగర కాంగ్రెస్ అభ్యర్థి ఏ.సి. సుబ్బారెడ్డి ముంగమూరువీధిలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్ బూత్‌లో, నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి తడికలబజారు సెంటర్‌లోని ఆర్‌ఎస్‌ఆర్ స్కూల్‌లో, ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి డికెడబ్ల్యూ కళాశాల బూత్‌లో, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వాకాటి నారాయణరెడ్డి వెంకటరెడ్డి నగర్‌లో ఉన్న బూత్‌లో ఓట్లేసారు. నెల్లూరురూరల్ వైకాపా అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నగర నియోజకవర్గంలో, నగర వైకాపా అభ్యర్థి పి.అనిల్‌కుమార్ రూరల్ నియోజకవర్గంలో ఓట్లేసారు.



ఓటు హక్కును వినియోగించుకుంటున్న జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్

# ఓటు... ఫైటు

ఇంతకుముందు ఎన్నికలకు ఇప్పటి ఎన్నికలకు చాలా తేడా కనిపిస్తుంది. గతంలో జరిగిన ఎన్నికల్లో హింస ఎక్కువుగా కనిపించేది. కాని ఇప్పుడు ఎన్నికల కమీషన్ ఎన్నికల నిర్వహణలో తెచ్చిన మార్పుల వల్ల అలాంటి అరాచకాలకు చాలావరకు తెరపడింది. జిల్లాలో ఎక్కడా రీపోలింగ్ అవసరం లేదంటే ఎన్నికలు సజావుగానే జరిగాయనుకోవచ్చు.

ఇక పోలింగ్ మొదలుకాగానే ఈవిఎంలు అక్కడక్కడా మొరాయించాయి. అధికారులు వెంటనే వాటిని సరిచేయడం, వాటి స్థానంలో కొత్తవాటిని పెట్టడం చేసారు. జిల్లా అంతటా కూడా పోలింగ్ ప్రశాంతంగానే జరిగింది. పోలింగ్‌ను ప్రశాంతంగా ముగించడంలో పోలీసుల పాత్ర ప్రశంసనీయమైనదే! ఎక్కడ చిన్న గొడవ జరిగిందని తెలిసినా భద్రతా దళాలు అక్కడికి వెంటనే చేరుకోవడం, గుంపులుగా వున్న వ్యక్తులను చెదరగొట్టడం చేసాయి. పోలీసులు తంతారనే భయంతో ఎవరు కూడా గొడవలకు దిగలేదు. ఈ ఎన్నికల్లో 10నియోజకవర్గాలలోనూ కాంగ్రెస్‌పార్టీ నామమాత్రంగా మిగిలిపోయింది. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద కూడా వైయస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలే కనిపించారు. జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడ భారీ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. అడిషనల్ డిజి గోపీకృష్ణను జిల్లాలో ఎన్నికల శాంతిభద్రతల పరిశీలకునిగా నియమించారు. జిల్లా ఎస్పీ నవదీప్‌సింగ్ ఆయనతో కలసి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర బలగాలను, పారామిలిటరీ బృందాలను నియమించారు. ఇక వెంకటగిరిలో వైకాపా అభ్యర్థి కొమ్మి లక్ష్మయ్యనాయుడు, తెలుగుదేశం అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణల మధ్య వాగ్యుద్ధం జరిగింది. వాహనంలో డబ్బు తరలిస్తున్నారని కురుగొండ్లపై కొమ్మి ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయన వాహనాన్ని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఇరుపార్టీల కార్యకర్తల మధ్య ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.

జిల్లాలోని పలు బూత్‌ల వద్ద తెలుగుదేశం, వైసిపి కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం చేటుచేసుకోగా పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని వారిని చెదరగొట్టారు. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది.


SRI BHARATH BUILDERS 25 Years 1989 2014 SBB BUILDING YOUR DREAMS

పాతికేళ్ళ పండుగ

అధునాతన ఆలోచనలతో... అత్యాధునిక ఆకర్షణలతో
సొంత ఇంటి కలలను నిజం చేస్తూ
పాతికేళ్ళ పండుగను జరుపుకుంటున్న
శ్రీ భారత్ బిల్డర్స్
అధినేతలు, యువ రూపశిల్పులు
పార్ట్‌నర్స్, మా వ్యాపార అభివృద్ధి కొరకు ప్రోత్సహిస్తున్న
T.V.S. చలపతిరావు - A. శ్రీధర్ గార్లకు
పాతికేళ్ళ పండుగ శుభాభినందనలు.

TMT STEELS
16-4-1797, Near Haranathapuram 4th Lane, Muthukur Road, Nellore - 524003. Ph: 0861 - 2335207. Cell: 98496 41435.



అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కౌంట్ కలదు



రజతోత్సవ శుభాకాంక్షలు

SRI BHARATH BUILDERS 25 Years 1989 2014 SBB BUILDING YOUR DREAMS

సొంత ఇంటి కలలను సాకారం చేస్తూ,
సుందర మందిర నిర్మాణానికి సహకారం అందిస్తూ
నెల్లూరు గృహస్థుల అభిమానాన్ని చూరగొంటూ
ఇరవై అయిదు వసంతాలు పూర్తి చేసుకున్న
శ్రీ భారత్ బిల్డర్స్
భవిష్యత్తులో ఇంకా ఎన్నో సంచలనాలకునాందిగా నిలవాలని ఆశిస్తూ...
T.V.S.చలపతిరావు - A.శ్రీధర్ గార్లకు
రజతోత్సవ శుభాకాంక్షలు.

SATYANARAYANA HARDWARE & PAINTS
Immadisetty Towers, Santhapet, Nellore - 524 001.
Cell: 99485 90756



కంగ్రాట్స్...

SRI BHARATH BUILDERS 25 Years 1989 2014 SBB BUILDING YOUR DREAMS

పాతికేళ్ళ క్రితం చిన్న సంస్థగా మొదలై
నేడు జిల్లా వ్యాప్తంగా సంచలనాత్మక నిర్మాణాలతో
తమదైన వొరవడితో కట్టుబడి రంగంలో అలజడి సృష్టిస్తున్న
శ్రీ భారత్ బిల్డర్స్
ఇరవై అయిదు వసంతాలు పూర్తి చేసుకున్న
ఆనంద సమయంలో సంస్థ సారథులు
T.V.S. చలపతిరావు - A. శ్రీధర్ గార్లకు
కంగ్రాట్స్.

మీ... అనుమారెడ్డి రామ్‌ప్రతాప్‌రెడ్డి

GENERAL
MITSUBISHI ELECTRIC AIR CONDITIONING SYSTEMS
Haier

SAI PRATAP AIR CONDITIONERS
15/173-A, Brundavanam, Nellore - 1.
Ph: 0861 - 2347273, Cell: 92464 64636, 98481 99149.



SRI BHARATH BUILDERS 25 Years 1989 2014 SBB BUILDING YOUR DREAMS

అభినందన సుమాంజలి

అందమైన ఇల్లుని ఆనందాల హరివిల్లుగా తీర్చిదిద్దుతూ
నెల్లూరులో నమ్మకానికి, నూతనత్వానికి మారుపేరుగా తమ సంస్థ
శ్రీ భారత్ బిల్డర్స్‌ని
తీర్చిదిద్ది, నేడు పాతికేళ్ళ పండుగ జరుపుకుంటున్న
T.V.S.చలపతిరావు - A.శ్రీధర్ గార్లకు
అభినందన సుమాంజలి.

M. Venkateswarlu M. Surendra
Sravanya
Multicuisine Restaurant
THE REAL SPICE OF VEGURU
Opp. T.D.P. Office, Srihari Nagar, Mini By-pass Road, Nellore.
Mob: 90000 80 747, 9246 770 747

# నెల్లూరు కబుర్లు

## నిర్మానుష్యంగా నెల్లూరు

ఎన్నికలో పక్క, ఎండలు మరోపక్క... వీటి దెబ్బకు బుధవారం నెల్లూరు నగరం కర్ఫ్యూ విధించినట్లుగా నిర్మానుష్యంగా మారింది. సాధారణంగా నెల్లూరు రోడ్లపై ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉంటుంది. వందలకొద్దీ ఆటోలు ర్యాలీ జరుగుతున్నట్లుగా పోతుంటాయి. అలాంటిది బుధవారం ఆటోల సందడి కూడా కనిపించలేదు. విద్యాసంస్థలకు ఓ పక్క సెలవులు కావడం, ఎన్నికల సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు సెలవు ప్రకటించడంతో నెల్లూరు నగరం బోసిపోయినట్లయ్యింది.

## టాప్ లీడర్స్ వచ్చారు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నెల్లూరుజిల్లాలో ఎన్నికల ప్రచారానికి ఆయా పార్టీల అగ్రశ్రేణి నాయకులంతా రావడం జరిగింది. బీజేపీ తరపున నరేంద్రమోడీ, యం.వెంకయ్యనాయుడు, ప్రకాశ్‌జవదేకర్, పవన్‌కల్యాణ్, కాంగ్రెస్ తరపున అజారుద్దీన్, రఘువీరారెడ్డి, చిరంజీవి, టీడీపీ తరపున చంద్రబాబునాయుడు, లోకేష్, వైయస్సార్ కాంగ్రెస్ తరపున వై.యస్.జగన్మోహన్‌రెడ్డి, సీపీఎం తరపున మధు, జైసమైక్యాంధ్ర పార్టీ తరపున ఎన్.కిరణ్ కుమార్‌రెడ్డి, లోక్‌సత్తా పార్టీ తరపున జయప్రకాశ్‌నారాయణ వంటి నేతలంతా జిల్లాకు వచ్చారు.

## ఇంటర్‌లో నెల్లూరు హవా!

ఈ నెల 3వ తేదీన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం 76శాతం ఉత్తీర్ణతతో నెల్లూరుజిల్లా రాష్ట్రంలోనే రెండోస్థానంలో నిలిచింది. జిల్లా నుండి మొత్తం 25,091 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 18,974 మంది(76%) ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 13,561మంది బాలురకు గాను 9,911మంది(73%), 11,530 మంది బాలికలకు గాను ,9063మంది(79%) ఉత్తీర్ణులయ్యారు. 2011లో 66%, 2012లో 63%, 2013లో 74శాతం ఉత్తీర్ణత రాగా ఈ సంవత్సరం 76శాతానికి పెరగడం విశేషం.

## సర్కార్ చదువు శెభాష్

ఈసారి ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలు సాధించడం విశేషం. జిల్లాలోని 23ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సగటున 73శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రభుత్వ కళాశాలల నుండి 2134మంది విద్యార్థులు హాజరు కాగా 1567 మంది ఉత్తీర్ణులయ్యారు. టి.పి.గూడూరు, సౌత్‌మోపూరు కళాశాలలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయి. వెంకటాచలం, దామరమడుగు, మనుబోలు, దగదర్తి కళాశాలలు 90శాతం ఉత్తీర్ణత సాధించగా, అతి తక్కువగా ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియకర్ కళాశాల 23.81శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది.

## రాజరాజేశ్వరి దీవెనలందుకున్న దినేష్‌రెడ్డి



నెల్లూరుజిల్లా తాళ్ళపూడికి చెందిన విశ్రాంత డిజీపీ దినేష్‌రెడ్డి హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి ప్రాంత ఎంపీగా పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. వైఎస్సార్సీపీ తరపున పోటీచేస్తున్న దినేష్‌రెడ్డి ఈ నెల 4న నెల్లూరులోని రాజరాజేశ్వరీ అమ్మవారిని దర్శించి దీవెనలందుకున్నారు. అమ్మవారి దయతో దినేష్‌రెడ్డి మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులవుతారని నెల్లూరీయులు ఆకాంక్షిస్తున్నారు.

## కోలాహలంగా వసంతోత్సవాలు

నెల్లూరు మూలాపేటలోని మూలస్థానేశ్వరాలయంలో ఈనెల 4న వసంతోత్సవాలు ఆరంభమయ్యాయి. అర్చకులు బాలాజీశర్మ, భువనేశ్వరీసమేత మూలస్థానేశ్వర స్వామికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. కనులపండువ చేసే విధంగా స్వామి పుష్పాలంకరణ చేసారు. దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కోవూరు జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షించారు. అలాగే స్టోన్‌హౌస్‌పేట, పప్పులవీధిలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణం కనకదుర్గా సేవాసమితి, కొలపర్తి రమేష్‌బాబు మిత్రమండలి సంయుక్త నిర్వహణలో కోలాహలంగా జరిగింది.

## ఓట్ల స్లిప్పులపై టిక్కులు

ఈసారి ఎన్నికల్లో డబ్బులు తీసుకున్న ఓటర్ల స్లిప్పులపై ఆయా రాజకీయపార్టీల వారు సిరాగుర్తులతో మార్కు చేసారు. ఓ పార్టీ వారు బ్లూ ఇంక్‌తో టిక్ చేసారు. ఇంకో పార్టీవారు ఎర్ర ఇంకుతో టిక్ పెట్టారు. కొన్ని చోట్ల ముందుగా డబ్బులు ఇచ్చి కలర్ మార్క్ చేసిన స్లిప్పులున్న ఓటర్లకు రెండోపార్టీ వాళ్ళ డబ్బు లివ్వకపోవడంతో ఓటర్లు తీవ్ర నిరాశకు గురయ్యారు.

## ఆకలి కేకలు

నెల్లూరులో పోలింగ్ విధుల కోసం వచ్చిన సిబ్బందికి భోజన ఏర్పాట్లు సక్రమంగా లేకపోవడంతో వారు ఆకలి కేకలు పెట్టారు. విధులకు హాజరు కాలేమంటూ నిరసనకు దిగారు. ఎన్నికల విధుల కోసం రెండు వేల మంది సిబ్బంది, వాహనాల డ్రైవర్లు డికెడబ్ల్యూ కళాశాలకు చేరుకున్నారు. అయితే వారికి సక్రమంగా భోజనం ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలమయ్యారు. ఎన్నికల విధుల కోసం వచ్చిన ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు కూడా తిండి సరిగా అందక బయట హోటళ్లకెళ్లి తినాల్సి వచ్చింది.

## 'నేను నా ఫ్రెండ్స్' సందడి

నెల్లూరులో మంగళవారం 'నేను నా ఫ్రెండ్స్' సినిమా యూనిట్ సభ్యులు అందరూ ఓటు హక్కును ఉపయోగించుకోవాలంటూ ప్రచారం చేసారు. గాంధీ బొమ్మ సెంటర్, విఆర్‌సి, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో అందరూ ఓటును సద్వినియోగం చేసుకుని మంచి నాయకులను ఎన్నుకోవాలంటూ వీరు ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకులు జి.యస్.రావు, నటీనటులు సిద్ధార్థవర్మ, హరీష్, దీపక్, రవి, అంజనా దేశ్‌పాండే, విష్ణుప్రియ, సంగీతరెడ్డి, హారిక పాల్గొన్నారు.

## పండుగలకు వచ్చినట్లే...

సాధారణంగా సంక్రాంతి పండక్కి లేదంటే సొంత ఊర్లో జరిగే తిరునాళ్లు, జాతరలకు ఇతర ప్రాంతాలలో స్థిరపడిన వాళ్లు సొంతూర్లకు వస్తుంటారు. మొన్న జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఓటేయడం కోసం కూడా జనాలు దూరభార ప్రాంతాల నుండి ఎంతో హుషారుగా వచ్చారు. బెంగుళూరు, హైదరాబాద్, విజయవాడ, విశాఖ, చెన్నై వంటి ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాలలో స్థిరపడిన నెల్లూరీయులంతా కూడా ఓటింగ్ కోసం ప్రత్యేకంగా తమ ఊర్లకు రావడం విశేషం.

## తూ.కొ. దాడులు

జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారులు మంగళవారం నెల్లూరు నుండి గూడూరు వరకు జాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్ బంకుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఒక బంకులో కొలతలు తేడా రావడం గమనించి కేసు నమోదు చేసారు. తూ.కొ శాఖ రాష్ట్ర నియంత్రకులు ఎస్.గోపాలరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా సహాయ నియంత్రకులు ఆర్.ప్రభుకుమార్, సిబ్బంది ఈ తనిఖీలు చేపట్టారు.




ఉదయగిరి పట్టణంలో జిల్లా ఎన్నికల అధికారులు ఎంతో అధునాతనంగా ఏర్పాటు చేసిన ఆదర్శ పోలింగ్ బూత్‌లో పోలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

## ఇంటర్‌లో 'నారాయణ' ప్రభంజనం

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ఎప్పటిలాగే నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. ఎంపీసీ విభాగంలో నరేంద్ర అనే విద్యార్థి వెయ్యి మార్కులకు గాను 989మార్కులు సాధించి జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచారు. వైష్ణవి 987, జశ్వంత్‌రెడ్డి 987, విష్ణుసాయి 986, ఎం.రాజేంద్రరెడ్డి 986 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో కె.కీర్తన 987మార్కులు సాధించింది. గ్రీష్మచౌదరి 986 సాధించింది. ఎంఇసి విభాగంలో పి.శివసాయి 952మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు.

## విశ్వసాయి విజయవిహారం

ఇంటర్ సెకెండ్ ఇయర్ ఫలితాలలో నెల్లూరు మాగుంట లే అవుట్‌లోని విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. బైపిసి విభాగంలో మోదిలి రిషిత వెయ్యికి 989 మార్కులు సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. అలాగే ఎ.లక్ష్మీవెంకట శివలాలస 984 మార్కులు, ఎన్.అనూషరెడ్డి 982, బి.సింధూష 982, జి.కావ్యశ్రీ 981, టి.వి.మురళీమనోహరశర్మ 981, స్నేహలత 976, పి.అరుణ 975, డి.వంశీకృష్ణ 975మార్కులు సాధించారు. ఎంపిసి విభాగంలో కె.సాయి హేమలత 981, డి.సాయికిరణ్ 978, ఎస్‌కె ఆలీమెబిన్ 978, టి.వి.ఆర్.అఖిల్ 977, పి.రిషితరెడ్డి 977, రామాంజనేయరెడ్డి 977, ఆర్.ప్రణతి 976, పి.సాయి నిఖిత 975మార్కులు సాధించారు.

ఈ సందర్భంగా ఈ కళాశాల డైరెక్టర్లు ఎన్.సత్యనారాయణ, జి.కృష్ణమోహన్‌లు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. తమ కళాశాలలో అనుసరించిన 5స్టెప్ ప్రోగ్రామ్, ఒత్తిడి లేని విద్యా విధానం వల్లే మంచి ఫలితాలు సాధించగలిగామని వారు చెప్పారు.

## ఐఐటిలో సత్తాచాటిన నారాయణ

ఈ నెల 3వ తేదీన విడుదలైన ఐఐటి-జెఇఇ మెయిన్స్ పరీక్షా ఫలితాలలో నారాయణ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. అన్నం వెంకటకృష్ణ 301మార్కులు, ఎం.కృష్ణమోహన్ 297 మార్కులు, పరీక్‌జైన్ 265మార్కులు సాధించారు. జిల్లాలో 200మార్కులకుపైన 20మంది విద్యార్థులు సాధించారు.

## జేఈఈ ఫలితాల్లో విజేత 'విశ్వసాయి'

ఐఐటీ, జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని విశ్వసాయి జూనియర్ల కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటిన సందర్భంలో ఈనెల 5న కళాశాల డైరెక్టర్లు ఎన్.సత్యనారాయణ, జి.కృష్ణమోహన్ వారికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించారు. ఈ సమయంలో డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ తమ కళాశాల నుంచి ఈ పరీక్షల్లో అతి తక్కువ మంది పాల్గొన్నగా వారిలో అత్యధికులు ఉత్తీర్ణత సాధించి అర్హత పొందడం తమకెంతో ఆనందాన్నిచ్చిందన్నారు. జేఈఈ మెయిన్స్‌లో ఉత్తీర్ణులైన అఖిలేష్, అఖిల్, ఎస్.హనుమసింహారెడ్డి, శ్రీకర్, సాయిహేమంత్, సాయికిరణ్, సురేంద్రరెడ్డి, రిషితరెడ్డి, ఆలియామెబీన్, రామాంజనేయులురెడ్డి, కావ్యలకు ప్రిన్సిపల్ జితేంద్ర, అధ్యాపకులు శ్రీరాములురెడ్డి, అహ్మద్, పెంచలరావు, వెంకటేశ్వర్లు, రంగనాథ్, సిద్ధారెడ్డి, కోటారెడ్డి స్వీట్లు పంచి మెచ్చుకున్నారు.

## అక్రమంగా సోదాలు



పోలీసులు ఒక రాజకీయపార్టీ వారికి వత్తాసు పలుకుతూ నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని పావని క్లాసిక్ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న తన సోదరి ఇంట్లో అర్ధరాత్రి సోదాలు చేయడం శోచనీయమని తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు.

మంగళవారం నెల్లూరులోని తన సోదరి ఉషారాణి ఇంటి వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డితో కుమ్మక్కైన పోలీసులు తన బావ ఇంట్లో లేని సమయంలో తమ సోదరి ఇంట్లో డబ్బులు దాచారంటూ సోదాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆ ఇంట్లో దొరికిన లక్షా 50వేల రూపాయలు ఎక్కడిదని ఆమెను ప్రశ్నిస్తూ పోలీసులు తీవ్ర ఇబ్బందులకు గురిచేసారని, రైస్‌మిల్లులు, సినిమాహాలు, ఇతరత్రా వ్యాపారాలు చేసేవారి ఇళ్లలో లక్షా 50వేల రూపాయలుండవా? అని ఆయన ప్రశ్నించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో వైకాపా నాయకుల కల్తీమద్యం పట్టుబడితే పోలీసులు చర్యలు తీసుకోలేదని, కాని తెలుగుదేశంపార్టీ వారిని మాత్రం వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.

## ఎండమండి.. ఉపశమనం

బుధవారం ఎన్నికల కోసమో ఏమో సూర్యభగవానుడు కాస్తా కనికరించాడు. మంగళవారం దాకా ఎండలు మండిపోయాయి. బుధవారం రోజు మాత్రం ఆకాశం మబ్బులు పట్టి వాతావరణం కొంత చల్లబడింది. దీంతో ఓటర్లు మధ్యాహ్నం సమయంలో కూడా పోలింగ్ బూత్‌లకు రాగలిగారు. ఎండ చల్లబడ్డాకా సాయంత్రంగా ఓటేద్దామనుకున్న వాళ్ళు కూడా మధ్యాహ్నం లోపే తమ ఓటు హక్కును వినియోగించుకోగలిగారు.

# కొత్త ప్రభుత్వం కోసం కోటి ఆశలతో...

సింహపురి సమాచారం

గట్టిగా మరో ఆరురోజులు కళ్లు మూసుకుంటే 5ఏళ్ల పాటూ మన భవిష్యత్‌ను తీర్చిదిద్దే కొత్త ప్రభుత్వం మన కళ్ల ముందుండబోతుంది. రాష్ట్ర విభజన తర్వాత 13కోస్తా, సీమజిల్లాలతో మిగిలిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఈ నెల 7వ తేదీన ఎన్నికలు ముగిసాయి. 16వ తేదీన ఫలితాలు వస్తాయి. ఆరోజే కొత్త ప్రభుత్వం ఏ పార్టీ ఏర్పాటు చేస్తుందో, ఎవరు ముఖ్యమంత్రి అవుతారో తేలిపోతుంది.

సీమాంధ్ర ప్రజలు యావత్తు కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వం కోసం, కొత్తగా రాబోయే ముఖ్యమంత్రి కోసం ఎదురుచూస్తున్నారు. కొత్త ప్రభుత్వంలోనైనా తమ బ్రతుకులు మారతాయని ఆశ పడుతున్నారు. ఎందుకంటే గత నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నా కూడా లేనట్లుగానే నడిచింది.

2004లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వై.యస్. ముఖ్యమంత్రి అయ్యాక అభివృద్ధిని పరుగులు పెట్టించారు. ఓ పక్క పరిశ్రమలు, ఇంకోపక్క ఓడరేవులు, మరోపక్క ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు, ఐటి ప్రాజెక్ట్‌లు, అన్నింటిని మించి ప్రజల గుండెలకు హత్తుకునేలా మలచిన అద్భుత సంక్షేమ పథకాలు... వీటికి తగ్గట్లుగానే ఆయన పాలించిన 5ఏళ్లపాటు సమృద్ధిగా వర్షాలు కురవడంతో పాడిపంటలతో రాష్ట్రం కళకళలాడింది. పరిపాలనలో ప్రజలకు మేలు జరగబట్టే 2009 ఎన్నికల్లోనూ తిరిగి ఆయనకే పట్టంకట్టారు. ఇంకో 5ఏళ్లు ఆయన పాలనే సాగివుంటే చేపట్టిన ప్రాజెక్ట్‌లన్నీ కూడా ఓ కొలిక్కి వచ్చి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచేది. కాని రెండోసారి సీఎం అయిన మూడు నెలలకే మృత్యువు ఆయనను హెలికాప్టర్ ప్రమాదం రూపంలో మింగేసింది.

వై.యస్. మరణంతో రాష్ట్రంలో రాజకీయ, ఆర్థిక సంక్షోభాలు తలెత్తాయి. రాష్ట్రానికి సమర్ధవంతమైన నాయకత్వం కొరవడింది. ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఢిల్లీకేసి చూసే రోశయ్య, కిరణ్‌లు సీఎంలుగా వచ్చారు. వై.యస్. పాలనలో ముసుగుతన్ని పడుకున్న కేసీఆర్, ఆయన చనిపోగానే పడగవిప్పి బుసలు కొట్టాడు. తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టాడు. ఇక్కడ నుండే రాష్ట్రంలో పలు సంక్షోభాలకు పునాది పడింది. అభివృద్ధి కుంటుపడింది. ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. పాలన నత్తనడకన సాగింది. రాష్ట్ర పాలనను సాగించలేక మధ్యలోనే రోశయ్య కాడెను దించేస్తే అధిష్టానం దానిని కిరణ్ భుజాలపైన పెట్టింది. పరిపాలనలో కొంత కఠినంగా వ్యవహరించినా అభివృద్ధి పరంగా ఆయన కూడా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లలేకపోయాడు. పరిపాలన అవకతవకలుగా సాగుతుండగానే కాంగ్రెస్ అధిష్టానం రాష్ట్ర విభజన అంశాన్ని ముందుకు తెచ్చింది. సిడబ్ల్యూసిలో తెలంగాణ తీర్మానాన్ని ఆమోదించడంతో రాష్ట్రం రావణకాష్టంలా మారింది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యకలాపాలు స్థంభించిపోయాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు భారీగా ఆర్థిక నష్టం వాటిల్లింది. ఇక విభజన తర్వాత జరిగిన నష్టం మాటల్లో చెప్పలేనిది. అంకెల్లో చూడలేనిది.

వీటన్నింటిని భర్తీ చేయాలంటే సమర్ధవంతమైన నాయకత్వం అవసరం. ప్రణాళికాబద్ధంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లగల పాలన అవసరం. ఆ పాలన కోసం ఇంకొన్ని రోజులు ఎదురుచూడక తప్పదు.

# మొదలు కాని ఆరులైన్ల పనులు



రాష్ట్రంలో తడ నుండి ఇచ్ఛాపురం దాకా ఇప్పటివరకు 4లైన్ల జాతీయ రహదారి వుంది. దీనికి ఆసియా హైవే 45గా కూడా గుర్తింపు వచ్చింది. ఎన్డీఏ హయాంలో ఎన్‌హెచ్-5ను 4లైన్లుగా అభివృద్ధి చేయగా, యూపిఏ హయాంలో దానిని ఆరులైన్లుగా మార్చడానికి సంకల్పించారు. రాష్ట్రంలో ఇచ్ఛాపురం నుండి మన జిల్లాలోని కోవూరు వరకు కూడా ఆరులైన్ల రహదారి విస్తరణ పనులు జోరుగా సాగుతున్నాయి. నాలుగులైన్లుగా వున్నప్పుడు చాలా గ్రామాల వద్ద రోడ్డు మీదే క్రాసింగ్‌లు ఉండేవి. దీనివల్ల అనేక ప్రమాదాలు జరుగుతూ వచ్చాయి. ఈ ప్రమాదాలను అరికట్టడానికి ప్రతి క్రాసింగ్ వద్ద కూడా అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మిస్తున్నారు. ప్రతిచోట వీటి పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామాలు వచ్చినప్పుడు ఆరులైన్ల రహదారితో పాటు సర్వీస్ రోడ్డును కూడా వేసి రహదారి నిర్మాణం పూర్తయిన చోట రోడ్డుకిరువైపులా కంచెను ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల పశువులు హైవే మీదకొచ్చి ప్రమాదాలకు కారణమయ్యే పరిస్థితి వుండదు.

రాష్ట్రంలో అంతటా ఆరులైన్ల విస్తరణ పనులు జరుగుతున్నా నెల్లూరు-తడల మధ్య మాత్రం ఈ పనులు మొదలుకాలేదు. ఆరులైన్ల విస్తరణ కోసం సర్వే, ల్యాండ్ మార్కింగ్, నష్టపరిహారం ఇవ్వడం వంటివి జరిగిపోయాయి. కాని పనులే మొదలు కాలేదు. ప్రభుత్వానికి స్వర్ణ టోల్‌వే వారికి ఇంకా ఒప్పందం కుదరకపోవడం వల్లే ఆరులైన్ల పనులు మొదలుకానట్లుగా తెలుస్తుంది.

## ఆచార్య అళహరి పాపారావుకు యూజిసి ఎమిరైటిస్ అవార్డు



నెల్లూరు జిల్లా కావలి మండలం అన్నగారిపాళ్లెంలో 1953లో జన్మించిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ ఆళహరి పాపారావుకు యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ (యూజిసి), న్యూఢిల్లీ ఎమిరైటిస్ ఫెలోషిఫ్‌ను అవార్డు చేసింది. ఈ మేరకు యూజిసి నుంచి ఉత్తర్వులు అందుకున్న ఆచార్య పాపారావు విధుల్లో చేరారు. ఈ ఫెలోషిపుకు రెండు సంవత్సరాల కాలపరిమితి ఉంటుంది. ఆళహరి పాపారావు ఎస్వీయూలో 1979లో అధ్యాపకుడిగా చేరారు. అనంతరం వర్శిటీలో వివిధ హోదాల్లో సమర్ధవంతంగా పనిచేశారు. 2012లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును అందుకున్నారు. డాక్టర్ అళహరి పాపారావుకు "లాయర్" శుభాభినందనలు.


# నారాయణ శ్రీచైతన్య విద్యాసంస్థలు

స్ఫూర్తిదాయకమైన ప్రణాళికతో ఇంటర్‌లో అద్భుత ఫలితాలు !
ఇవి పోటీ పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకులకు పునాదులు !!

1 Always No.1

Sr. Inter - 2014 MPC



990/1000
Nikitha Kondapalli
H.No. 1424230929

989 | 989 | 989 | 989 | 989 | 989 | 989

AP మొత్తం సీనియర్ ఇంటర్ MPC లో 1000 మార్కులకు గాను
950 మార్కుల పైన 64.3% మా నారాయణ శ్రీచైతన్య విద్యార్థులే.

988/1000 Sandhya Sri Ch., H.No. 1424211433
988/1000 Ch. Mahesh Kumar, H.No. 1405233911
988/1000 M. Akhil Kumar, H.No. 1428219788
988/1000 K. Amani, H.No. 1405245967
988/1000 B. Vinisha, H.No. 1415249343
988/1000 K. Balaji, H.No. 1402215579
988/1000 Sai Sirisha K, H.No. 1403223487
988/1000 G. Sai Aiswarya, H.No. 1422221988
988/1000 A. Rohith Kumar, H.No. 1405228704
988/1000 R. Sirija, H.No. 1428231581
987/1000 V. Padmini H.No. 1412210979
987/1000 N. Nikitha H.No. 1405239324
987/1000 P. Srihasa H.No. 1406215999
987/1000 T. Prathyusha H.No. 1402212029
987/1000 P. Vishnavi H.No. 1408220877
987/1000 K. Rohitha Lakshmi H.No. 1406214514
987/1000 K. Harish Kumar H.No. 1428251404
987/1000 A. Manasa H.No. 1409219128
987/1000 N. Ravali H.No. 1415228819
987/1000 V. Bhavani H.No. 1425224333
987/1000 D. Samiya Kushnuma H.No. 1409224018
987/1000 E. Sushmitha H.No. 1415252230
987/1000 B. Mahitha H.No. 1428250330
987/1000 P. Venkat Rathan H.No. 1405221798
987/1000 M. Lakshmi H.No. 1415244103
987/1000 A. Sushmitha H.No. 1410213904
987/1000 N. Jashwanth Reddy H.No. 1408222176
987/1000 M. Arun Kumar H.No. 1415247858
987/1000 K. Satya Sai H.No. 1402226920
987/1000 P. Venkata Harish H.No. 1414227679
987/1000 B. Madhuri H.No. 1403224276
987/1000 M. Uday Teja H.No. 1415247617
987/1000 SH. Ruksana Begum H.No. 1405228249
987/1000 B.S.V.S. Chandra Hasa H.No. 1415230192
987/1000 B. Sandya Rani H.No. 1422220566
987/1000 K. Srikanth H.No. 1414213341
987/1000 B. Ravi Teja H.No. 1411218458
987/1000 M. Sowmya H.No. 1405251546
987/1000 S. Rama Subha Sri H.No. 1422222170
987/1000 M. Nikhil Harsha H.No. 1415248561
987/1000 M. Sai Naga Raju H.No. 1404223876

MPC గ్రాండ్ టోటల్ మార్కులపై విశ్లేషణ

| మార్కులు | నారాయణ శ్రీచైతన్య విద్యార్థుల సంఖ్య | ఆం.ప్ర. మొత్తం విద్యార్థుల సంఖ్య | నారాయణ శ్రీచైతన్య విద్యార్థుల శాతం |
|---|---|---|---|
| 987 ఆపైన | 49 | 89 | 55.1% |
| 985 ఆపైన | 115 | 214 | 53.7% |
| 980 ఆపైన | 733 | 1209 | 60.6% |
| 975 ఆపైన | 2166 | 3398 | 63.7% |
| 970 ఆపైన | 4137 | 6521 | 63.4% |
| 960 ఆపైన | 9182 | 14307 | 64.2% |
| 950 ఆపైన | 14821 | 23063 | 64.3% |
| 940 ఆపైన | 20596 | 32166 | 64.0% |
| 930 ఆపైన | 26143 | 41086 | 63.6% |
| 900 ఆపైన | 41315 | 66990 | 61.7% |

గ్రూప్ సబ్జెక్ట్స్- సెంట్ పర్సెంట్ - విశ్లేషణ

| సబ్జెక్ట్ | మార్కులు | నారాయణ శ్రీచైతన్య విద్యార్థుల సంఖ్య | ఆం.ప్ర. మొత్తం విద్యార్థుల సంఖ్య | నారాయణ శ్రీచైతన్య విద్యార్థుల శాతం |
|---|---|---|---|---|
| MAT 2A/2B | 75 / 75 | 58855 | 107263 | 54.87% |
| BIO (BOT+ZOO) | 60 / 60 | 13789 | 22432 | 61.5% |
| PHY | 60 / 60 | 16169 | 26368 | 61.32% |
| CHEM | 60 / 60 | 1365 | 2099 | 65.03% |

drusyaadvt.in

నారాయణ శ్రీచైతన్య విద్యా సంస్థలు

శ్రీ శార్వాణి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సౌజన్యంతో...

గల్పిక

# వెల్లివిరిసిన రాజకీయ స్నేహాలు

అది మతకలహాలరహిత నగరంగా ఐఎస్ఐ గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరం. అప్పటికే సార్వత్రిక ఎన్నికలు ముగిసాయి. శంషాబాద్ ఎయిర్‌పోర్టు ప్రాంగణం. ఢిల్లీ వెళ్లడానికి తెలంగాణ హీరో కేసీఆర్ వచ్చాడు. అప్పుడే చెన్నై నుండి వచ్చిన విమానంలో పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ దిగాడు. ఎన్నికల సమయంలో వీరిద్దరూ ఒకరిపై ఒకరు తీవ్రంగా విమర్శలు చేసుకోవడాన్ని అందరూ చూసారు. కేసీఆర్‌కు తాట తీస్తానని పవన్ అంటే... ఒక్క మాటంటే పవన్ కల్యాణ్‌ను తుకడాలు తుకడాలుగా నరికేస్తానని కేసీఆర్ అన్నాడు. వారిమధ్య ఈ స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. అక్కడున్న పోలీసులకు వాళ్లు ఎన్నికల్లో అనుకున్న మాటలు గుర్తుకొచ్చాయి. వీరిద్దరూ ఎదురెదురుగా వస్తున్నారు. ఒకర్నొకరు చూసుకున్నారంటే కలబడి తన్నుకోవడం ఖాయం, వీరిని ఎలాగైనా తన్నుకోకుండా ఆపాలని పోలీసులు అప్రమత్తమవుతుండగా... ఈలోపే కేసీఆర్, పవన్ ఒకర్నొకరు చూసుకున్నారు. వెంటనే సినిమాలో హీరో విలన్‌లు ఎదురెదురుగా పరుగెత్తుతున్నట్లుగా పరుగెత్తసాగారు. అది చూసి పోలీసులకు, అక్కడున్న వారికి టెన్షన్ పెరగసాగింది. అయితే వీరు ఊహించిన సీన్ ఒకటి, అక్కడ చోటుచేసుకున్న సీన్ మరొకటి. కేసీఆర్, పవన్‌లు హీరో, విలన్‌లుగా కలబడలేదు. సినిమాల్లో హీరో, హీరోయిన్‌లు పరుగెత్తి వాటేసుకున్నట్లుగా ఆలింగనం చేసుకున్నారు. కేసీఆర్ ఉండి... అరే పవన్ భాయ్... ఎలా ఉన్నావ్, తెలంగాణలో ఎన్నికల ప్రచారం భలే చేసావురా భాయ్... నువ్వు నన్ను మస్తుగా తిట్టిపోయావా... దాంతో నాకే మంచి జరిగిందిరా భాయ్. సీమాంధ్రుడు మా కేసీఆర్ అన్నను తిడతాడా అని నీ మీద కోపంతో తెలుగుదేశం, బీజేపీలకు ఓట్లేసే వాళ్లు కూడా మా పార్టీకి ఓట్లేసేసారు. నీ ప్రచారం వల్ల మాకు సీట్లు పెరిగినయ్. నీకు థాంక్స్‌రా భాయ్... అని అన్నాడు. అందుకు పవన్ కల్యాణ్... నాక్కొంచెం తిక్కుంది... దానికో లెక్కుంది. ఆ తిక్క, ఆ లెక్క ప్రకారమే నీకు సీట్లు పెరిగాయన్నాడు. కేసీఆర్ అందుకుని... నిన్ను ముక్కలు ముక్కలుగా నరికేస్తానని ఎన్నికల సభలో చెప్పా... ఆ మాటలన్నీ ఉత్తుత్తికే... నేనెప్పుడన్నా ఎవరినన్నా నరికానా ఏంటి... నోటి మాటలు తప్పితే, అవేవీ మనసులో పెట్టుకోవద్దురా భాయ్ అని అన్నాడు. నేనేం తక్కువ తిన్నానా కేసీఆర్ అన్నా... నీ తాట తీస్తానంటిని, నాకు మాత్రం రోజూ అదే పనా... ఏదో ఎన్నికల సమయం కాబట్టి అలా మాట్లాడాను. నువ్వు కూడా ఏం మనసులో పెట్టుకోవద్దే అని చెప్పాడు. వీరు మాట్లాడుకుంటుండగా డెహ్రాడూన్ వెళ్లడం కోసం జగన్, చెన్నై వెళ్లడం కోసం బాలకృష్ణలు కూడా అక్కడకు వచ్చారు. కేసీఆర్ వుండి... అరే బాలకృష్ణ, నువ్వు కూడా తెలంగానలో మీ బావకు ప్రచారం చేసి ఉండాల్సిందని అన్నాడు. నేను చేసి వుంటే తెలుగుదేశం గెలిచేదా అని బాలకృష్ణ అడిగాడు. కాదురా భాయ్... మాకు ఇంకో నాలుగు సీట్లు పెరిగేవి. పవన్ కల్యాణ్ వచ్చి కొంత మేలు చేసాడు. నువ్వు కూడా వచ్చి తొడగొట్టడమో, కంటి చూపుతో చంపడమో చేసి ఉంటే మాకు క్లియర్ మెజార్టీ వచ్చేది. అయినా హిందూపురంలో నువ్వు గెలుస్తున్నావా లేదా అని కేసీఆర్ అడిగాడు. అంతా 'దైవేచ్ఛ' అని 'సింహా'లో డైలాగ్ పలికి బాలకృష్ణ అక్కడ నుండి వెళ్లిపోయాడు. ఏం జగన్... సీమాంధ్రలో నీ పరిస్థితి ఏంటని కేసీఆర్ అడిగాడు. ఏముంది కేసీఆర్ అన్నా... రాష్ట్ర విభజన జరిగిందే మనిద్దరి కోసం, కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణను నీకు, సీమాంధ్రను నాకు రాసిచ్చేసినట్లయ్యింది. సీమాంధ్రలో నాకు పూర్తి మెజార్టీ ఖాయం. పవన్ కల్యాణ్ తెలుగుదేశానికి, బీజేపీకి ప్రచారం చేస్తే తెలంగాణలో నీకు, సీమాంధ్రలో నాకు సీట్లు పెరిగాయి. బాలకృష్ణను కూడా సీమాంధ్రలో పూర్తిగా తిప్పి ఉంటే ఇంకొన్ని సీట్లు పెరిగి ఉండేవని జగన్ అన్నాడు. అంతలో సూట్‌కేసు పట్టుకుని చంద్రబాబునాయుడు అక్కడకు వచ్చాడు. జగన్, కేసీఆర్, పవన్‌లు ఆయనతో మర్యాదపూర్వకంగా మాట్లాడారు. ఆరోగ్యం గురించి వాకబు చేసారు. 65ఏళ్ల వయసులో కూడా బాగా కష్టపడ్డారని జగన్ ఆయనను అభినందించారు. దానికి చంద్రబాబు... ఏం చేసేది నాయనా, అంతా నీవల్ల, ఆ సోనియా వల్లే అని అన్నాడు. నావల్ల తిరిగారంటే అర్థముంది. మీకు ప్రధానపోటీ మేమే కాబట్టి, మీరు గట్టిగా పోరాడారు. మరి సోనియాగాంధీ ఏం చేసిందని జగన్ అడిగాడు. అప్పుడు చంద్రబాబు... అంతా ఆ మహాతల్లి వల్లే జరిగింది. మీ తండ్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి చనిపోగానే నిన్ను ముఖ్యమంత్రిని చేసుంటే పోయేది. నువ్వు సీఎంగా వున్నా కాంగ్రెస్ అధిష్టానం ఎలాగూ మీ చేత పనిచేయించేది కాదు. కేంద్రంలో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత ఇక్కడ కూడా వుండేది. ప్రతిపక్షంగా మేం బలపడేవాళ్ళం. ఈ ఎన్నికల్లో మా పార్టీ అధికారంలోకి వచ్చి ఉండేది. కాని సోనియా సీఎం పదవి ఇవ్వలేదని నువ్వేమో బయట కొస్తివి.. మాకు రావాల్సిన ఓట్లను నువ్వు కొల్లగొడితివి... నా కొంప కొల్లేరు చేస్తివి. అని వాపోయాడు. జగన్ వుండి... రాజకీయాల్లో ఇవన్నీ సర్వసాధారణంలే చంద్రబాబు గారు... అదిసరేగాని, మీరు అధికారంలోకి వస్తే రైతులకు ఋణమాఫీ అన్నారుగా... అదెలా సాధ్యమవుతుందో కొంచెం చెబుతారా... రేపు నేను సీఎం అయితే మీ వాగ్ధానాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తానన్నాడు. దానికి చంద్రబాబు.. నాకు మాత్రం తెలుసా ఏంటి... రైతుల ఓట్లు రాబట్టాలంటే అంతకంటే మార్గం లేదు కాబట్టి హామీ ఇచ్చానన్నాడు. అప్పుడు కేసీఆర్ ఉండి... చంద్రన్నా... ఇంతకుముందు నువ్వు క్రికెట్‌లో టీ-20 మాదిరిగా విజన్ 2020 అంటుంటే వాడివి కదా... అంటే ఏంటని అడిగాడు. వెంటనే పక్కనే ఆయనతో పాటు ఉన్న రేవంత్‌రెడ్డి... 2020దాకా ప్రతిపక్షంలోనే ఉంటామని... ఇక పదండి సార్! ఫ్లైట్ టైం అయ్యిందని చంద్రబాబును తోడ్కొని పోయాడు రేవంత్‌రెడ్డి. జగన్, కేసీఆర్, పవన్‌లు ఒకరికొకరు కరచాలనం చేసుకుని వచ్చే 5ఏళ్లు స్నేహితులుగానే మాట్లాడుకుందామని ఎవరిదారిన వాళ్లు బయల్దేరారు.

**నీతి:** *నాయకుల శత్రుత్వాలు అశాశ్వతం... వాళ్లకు ఓట్లేసే ప్రజలే బకరాలనేది శాశ్వతం.*

కదంబం

## స్వార్థాను బంధం

కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి,
కనిగిరి, సెల్.99487 74243.

అమ్మ కడుపులోంచి
భూమాత ఒడిలోకి రానంటే రానంటూ
మారాము చేసిన మనిషి
గర్భస్థలిలో తొమ్మిది మాసాలే అనుమతంటూ
నెట్టేసిన విధిని ఏమనలేక
ఏడుస్తూనే వెలికివస్తాడు!
భూమ్మీద జీవితంలోకి దోగాడుతూ
తప్పటడుగులు వేస్తూ! తప్పటడుగులు వేస్తూ!
వెంటబడ్డ యవ్వనాన్ని ఎత్తుకుంటు,
మొత్తుకుంటూ
దు:ఖసారాన్ని క్రోలుతూ
కలల గూళ్లు కట్టుకుంటూ
ఆత్మవిశ్వాసాన్ని కూడదీసుకుంటూ
సంసార సాగరాన్ని ఈదుతున్నాడు!
చిలుకుతున్న జీవితంలో ఉపలబ్ధిగా
ఎన్నో ఆనందాలు
మరెన్నో అనుబంధాలు
ఎన్నెన్నో దు:ఖాలు
ప్రక్కనే కూర్చొని పలుకరిస్తూ
తీపి చేదుల చిత్రరుచులను అందిస్తూ...
ముసలితనం ముంగిట కూర్చొని
జ్ఞాపకాల ఊహల పల్లకీల్లో
నిన్నటిని నేటిని రేపటిని మోస్తున్న ఆశలు
హృదయాకాశం వెలుగు కిరణాలే కాదు
దు:ఖమేఘమూ ఆవహించి
చీకు చింత చినుకులతో తడుపుతున్నా
ముద్దు మురిపాలతో పెంచిన అమ్మకు
ముద్ద పెట్టకుండా ఆప్యాయత తెంచుకున్న మనిషి
ఏ స్వార్థాను బంధమో ఏమో కాని
పుడమితల్లిని వీడిపొమ్మంటే
పుట్టెడు దు:ఖంలో మునిగిపోతుంటాడు!

## గుర్రాల రమణయ్యకు "కలహంస" పురస్కారం



నెలవంక నెమలీక సాహిత్య మాసపత్రిక తృతీయ వసంతోత్సవం సందర్భంగా ఇటీవల రంగారెడ్డి జిల్లా తాండూరులో జరిగిన సభలో నెల్లూరు కవి గుర్రాల రమణయ్య సాహిత్య కృషికి అభినందిస్తూ సత్కరించారు. పత్రిక సంపాదకులు యక్కలూరి శ్రీరాములు, లక్కరాజుదేవి, జానపద వాగ్గేయకారుడు గోరేటి వెంకన్నలు "కలహంస" పురస్కారాన్ని గుర్రాల రమణయ్యకు అందించి గౌరవించారు.

## హనుమజ్జయంతి ఉత్సవాలు

నెల్లూరు దర్గామిట్టలోని శబరి శ్రీరామక్షేత్రంలోని ఈనెల 20 నుంచి 23వతేదీ వరకు హనుమజ్జయంతి ఉత్సవాలు జరుగనున్నాయని ఆలయం ఛైర్మెన్ చెన్నూరు వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. 20వతేది సాయంత్రం అంకురార్పణ, 21ఉదయం అభిషేకం, హోమం, సాయంత్రం చందనాలంకారం, హోమం, పూజలు జరుగుతాయని తెలిపారు. 23 ఉదయం అభిషేకం, సుందరకాండ పారాయణం, లక్ష మల్లెల పూజ, పూర్ణాహుతి, సాయంత్రం వెండి తమలపాకుల అర్చన, పూలంగిసేవ, వెండి డాలర్‌తో చిన్నారులకు కంకణధారణలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా 17వతేదీ నుంచి 20వతేదీ వరకు 72గంటల పాటు హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతుందని తెలిపారు.

## కాశీవిశ్వనాథుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నెల్లూరు ఉస్మాన్‌సాహెబ్‌పేటలోని కాశీ విశ్వనాథ ఆలయంలో ఈనెల 9న బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. 9న సాయంత్రం అంకురార్పణ జరుగగా, 10వతేదీ ఉదయం ధ్వజారోహణం, రాత్రి శేషవాహనసేవ, 11వతేది చంద్రప్రభ అలంకారం, 12వతేదీ రావణసేవ, 13న ఉదయానగిన్నెభిక్ష, రాత్రి నందిసేవ, 14న కల్యాణోత్సవం, 15వ తేదీ రథోత్సవం, రాత్రి గజవాహన సేవ, 17న పుష్పయాగం, ఏకాంతసేవలు జరుగుతాయని ఆలయ ఈఓ వి.మధుసూదన్‌రావు తెలిపారు.

## నెల్లూరు రైల్వేస్టేషన్లో ఉచిత వైద్య శిబిరం

నెల్లూరు రైల్వేస్టేషన్‌లో ఈనెల 4న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈశ్వర దంత వైద్యశాల, ఇండియన్ ఆర్థోపెడిక్ ట్రామా సెంటర్, నెల్లూరు విజేత హాస్పిటల్ వైద్యులు పలువురు వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రైల్వే కూలీలు, ప్రయాణీకులు తదితరులు శిబిరంలో వైద్య సలహాలు పొందారు.

## నెల్లూరు కవులకు తెలుగు రక్షణ వేదిక పురస్కారాలు



విజయవాడలో మే 1న తెలుగు రక్షణ వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు సాహిత్యరంగంలో కృషిచేస్తున్న కవులకు జయనామ సంవత్సర పురస్కారాలు అందించారు. నెల్లూరుకు చెందిన రాచపాళెం రఘు, ఘాలి లలిత, కె.మురళీమోహన్ రాజులను వేదిక అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ ఆలిండియా రేడియో సీనియర్ వ్యాఖ్యాత జయప్రకాష్‌లు ఈ పురస్కారాలు ప్రదానం చేసారు. ఎక్స్‌రే అవార్డు కమిటీ కార్యదర్శి బి.ఆంజనేయరాజు, స్వతంత్ర భారతి సంస్థ అధ్యక్షుడు సురవరపు రమేష్, చలపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన, కవిత, కార్టూన్, చిత్రలేఖన పోటీలు

జయహో ఆంధ్రప్రదేశ్ ఆర్గనైజేషన్ సంస్థ రాష్ట్రస్థాయిలో "నేనే ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ ప్రథమ ముఖ్యమంత్రినైతే" అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖన, కవిత కార్టూన్‌ల పోటీలను జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో వేర్వేరుగా నిర్వహిస్తామని విజేతలకు జూన్ 2వతేదీ హైదరాబాద్‌లో ప్రముఖుల సమక్షంలో బహుమతి ప్రదానం జరుగు తుందని తెలిపారు. వివరాలకు సెల్‌నెం.98660 23933లో సంప్రదించవచ్చన్నారు.

## కాంగ్రెస్ స్మాష్

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణలో కాంగ్రెస్‌కు కనీసం ప్రతిపక్ష హోదా దక్కే అవకాశమైనా ఉంది, కాని సీమాంధ్రలో చూస్తే ఒక్క సీటు కూడా దక్కే అవకాశాలు కనిపించడం లేదు. సీమాంధ్రలో 25లోక్‌సభ, 175శాసనసభస్థానాలకు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను నిలబెట్టింది. రాష్ట్ర విభజన వల్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు చాలామంది ఆ పార్టీని వదిలి ఎన్నికలకు ముందే వైకాపా, తెలుగుదేశం, జైసమైక్యాంధ్ర పార్టీలలో చేరిపోయారు. మిగిలిన నాయకులతోనే కాంగ్రెస్‌పార్టీ ఈ ఎన్నికలను ఎదుర్కొనే ప్రయత్నం చేసింది. ఓటమి భయంతో చాలామంది సీనియర్ నాయకులు ఈ ఎన్నికల్లో పోటీ చేయలేమని ముందుగానే చేతులెత్తేసారు. మొండిధైర్యంతో కొంతమంది రంగంలోకి దిగారు. ఆనం రామనారాయణరెడ్డి, బొత్స సత్యనారాయణ, కన్నా లక్ష్మీనారాయణ, రఘువీరారెడ్డి, శైలజానాథ్ వంటి వాళ్లు కాంగ్రెస్ అభ్యర్థులుగా దిగారు. సీమాంధ్రలోని ఏ ఒక్క అసెంబ్లీలోగాని, లోక్‌సభలో గాని కాంగ్రెస్ పార్టీ గెలిచే వాతావరణమే లేదు. గెలవకపోగా చాలా చోట్ల మూడు, నాలుగు స్థానాలలోను, అత్యధిక స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయే పరిస్థితిలోనూ ఉండడం గమనార్హం.

# రాశి - మీ వాసి



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

తేది. 09.05.2014 నుండి
తేది. 15.05.2014 వరకు

ఈ వారం మేషంలో రవి, 15వ తేది నుండి వృషభంలో రవి, వృషభం బుధుడు, మిథునంలో గురువు, కన్యలో కుజుడు, తులలో శనిరాహువులు, మేషంలో కేతువు మీనంలో శుక్రుడు, సింహ కన్య తులా రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

**పంచాంగము: తేది 13 మంగళవారము నృసింహజయంతి.**
**ముహుర్తము: తేది 10 శనివారం ఉదయం 8.20 నుండి 10.30లోగా మిధునలగ్నమున వివాహము.**

**వైశాఖ మాస శుక్ల పక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 09 | శుక్ర | దశమి | రా॥గం.11.27వ॥ |
| తేది. 10 | శని | ఏకాదశి | రా॥గం.12.43వ॥ |
| తేది. 11 | ఆది | ద్వాదశి | రా॥గం.1.27వ॥ |
| తేది. 12 | సోమ | త్రయోదశి | రా॥గం.1.44వ॥ |
| తేది. 13 | మంగళ | చతుర్దశి | రా॥గం.1.25వ॥ |
| తేది. 14 | బుధ | పూర్ణిమ | రా॥గం.12.42వ॥ |
| తేది. 15 | గురు | పాడ్యమి | రా॥గం.11.36వ॥ |

## మేషం



అశ్వని, భరణి, కృతిక 1 పాదము

వృత్తి వ్యాపారాలలో వ్యాపకం, ఆర్థికస్థితి బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. సోదరులకు మేలు జరుగుతుంది. అవసరాలలో ఋణం లభిస్తుంది. యజమానులకు వర్కర్లతో ఇబ్బందులుంటాయి. అనుకున్న పనులు నిదానంగా జరగడం వల్ల టెన్షన్‌గా ఉంటుంది. షేర్లు నిరుత్సాహపరుస్తాయి. వస్తు వాహన రిపేర్లు, స్థానమార్పులుంటాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్త.

## వృషభం



కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

సభలు సమావేశాలలో మీ మాటకు విలువ గౌరవము బాగుంటుంది. ఆర్థికస్థితి బాగుంటుంది. అయినా ఖర్చులు పెరుగుతాయి. వృత్తి వ్యాపారాలలో అనుభవం, రాణింపు పొందుతారు. క్రొత్త పెట్టుబడులు, భాగస్వామ్య వ్యాపారాలలో తొందరపాటు వద్దు. నిర్ణయాలు నిధానంగా తీసుకొనండి. బంధుముఖ్యుల అనారోగ్య వార్తలువింటారు. కుటుంబం సౌఖ్యం బాగుంటుంది.

## మిధునం



మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

ప్రభుత్వ అనుమతులు పొందడం, లీజులు కాంట్రాక్టుల పొడిగింపు జరుగుతుంది. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు, కార్యసామర్థ్యం బాగుంటుంది. అనుకున్న పనులు సమర్ధవంతంగా జరుపుకొంటారు. మీ సలహాలు సూచనలు ఇతరులకు మేలు కలిగిస్తాయి. స్థిరాస్తుల లావాదేవీలు, వ్యాపార భాగస్వామ్యాలు నిర్ణయంకాగలవు. మీ ఆరోగ్యం బాగుంటుంది.

## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

ఆర్థికంగా కుదుటపడతారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి జరిగి ఆదాయం పెరుగుతుంది. కుటుంబ ఖర్చులు శుభకార్యాల ఖర్చులు అదనంగా ఉంటాయి. సోదరవర్గానికి మేలు జరుగుతుంది. బంధుమిత్రులతో సంబంధాలు బలపడతాయి. స్థిరాస్తుల లావాదేవీలలో జాగ్రత్త వహించాలి. దూరప్రయాణాలుండగలవు. కుటుంబసౌఖ్యం బాగుంటుంది.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

వృత్తి ఉపాధి పథకాలలో నిలద్రొక్కుకుంటారు. ఆర్థిక వ్యవహారాలను వ్యాపారాలను సమర్ధవంతంగా నిర్వహించి ఆదాయం పెంచుతారు. స్త్రీలకు అనారోగ్య బాధలుంటాయి. వ్యవహారాలలో తగిన నిర్ణయాలు తీసుకొని విజయం సాధిస్తారు. ఉద్యోగులకు ప్రతిభకు తగ్గ గుర్తింపు, అధికారరులతో సత్సంబంధాలుంటాయి. గృహ వాహన వస్తు రిపేర్ల ఖర్చులు పైనబడగలవు. బిడ్డలకు విద్యావృద్ధి బాగుండుట జరుగుతుంది.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

రావలసిన బాకీలు లభించడం, అనుకోని ఆదాయం రావడం జరుగుతుంది. బుధ గురువారాలలో అదనపు ఖర్చు ఎక్కువగా ఉంటుంది. శుభకార్యాలలో పాల్గొనడం, దూరప్రయాణాలుండగలవు. అనుకున్న పనులు సక్రమంగా పూర్తిచేస్తారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి బాగుండి ఆదాయం పెరుగుతుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తపడండి, గాయాలు తగలవచ్చు.

## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

ఆర్థిక ఇబ్బందులు, వత్తిడులుంటాయి. వ్యాపార వర్గాలకు అవకాశాలు తగ్గవచ్చును. వచ్చే ఆదాయం ఖర్చులకు సరిపోతుంటుంది. స్థిరాస్తుల లావాదేవీలందు, ఆర్థిక లావాదేవీలందు వెనక్కు తగ్గవలసి వస్తుంది. ముఖ్య పత్రాలు వస్తువులు పదిలపరచుకొనండి. వస్తు, వాహన గృహ రిపేర్ల ఖర్చులు, శుభకార్యాల ఖర్చులు పైనబడగలవు. ప్రభుత్వ కార్యాలయాలలో పనులు ఆలస్యంకాగలవు.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆర్థిక ఇబ్బందులు, వ్యాపారవర్గాలకుగల ఇబ్బందులు కొంత తగ్గుతాయి. వృత్తి వాయ్పవరాలలో స్వల్పంగా ఆదాయం పెరుగుతుంది. కుటుంబసౌఖ్యం బాగుండినా, పిల్లల ప్రవర్తన కొంత ఇబ్బందులు కలిగిస్తుంది. విలువైన వస్తువులు, స్థిరాస్తుల కొనుగోలు వాయిదా పడతాయి. అనుకున్న పనులు నెరవేరడానికి గట్టి కృషి అవసరం. రావలసిన బాకీలు కొంత వరకు లభిస్తాయి.

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

వ్యాపారాలలో అభివృద్ధి, ఆదాయం పెరగడం, వృత్తి జీవనములో ఆదాయము పెరుగుదల ఉంటుంది. ఆర్థిక సమస్యలు కుటుంబసమస్యలు పరిష్కారానికిరాగలవు. బంధుముఖ్యుల అనారోగ్య వార్తలు వింటారు. ముఖ్య విషయాలపై సంప్రదింపులుంటాయి. శుభకార్యముల నిర్ణయం జరగడం, శుభకార్యములలో పాల్గొనడం దూరప్రయాణాలుంటాయి. ఆరోగ్యం బాగుంటుంది.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

వ్యాపారవర్గాలకు అదనపు వనరులు సమకూరుతాయి. పోటీతట్టుకొని వ్యాపార రాబడిని పెంచుతారు. వృత్తిపరంగా మంచి ప్రాబల్యం ఉంటుంది. శుభ కార్యాలకు హాజరుకావడం, శుభకార్యప్రయత్నాలలో కాల విలంబన జరుగుతుంది. బంధుమిత్రులు కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. ఇంటికి సంబంధించిన విలువైన వస్తు సామాగ్రిని సమకూర్చుకుంటారు.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

తొందరపడి అగ్రిమెంట్లు చేసుకొనడం, అప్పులివ్వడం, హామీలివ్వడం చేయవద్దు. వాహనాలు విషయంలో కరెంటు పనులు చేసేవారు జాగ్రత్తగా ఉండండి గాయాలు తగిలే అవకాశం ఉన్నది. వ్యాపార నిర్వహణలో మీ ప్రణాళికలు, ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఆదాయం పెరుగుతుంది. బంధువుల రాకపోకలు ప్రముఖులతో పరిచయాలుంటాయి.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు సర్దుబాటుకాగలవు. వ్యాపారాలలో అవకాశాలు, పెట్టుబడులుంటాయి. ఆదాయం పెరుగుతుంది. మీ పనులు జరుపుకొనేందుకు జరిపే ప్రయత్నాలు ఆలోచనలు ఫలించగలవు. వృత్తి జీవనం వారికి ఆశావహంగా ఉంటుంది. ఆస్తి వ్యవహారాలు, బాకీ వ్యవహారాలు సంతృప్తినిస్తాయి. ఇంటి వసతులను సమకూర్చుకొంటారు.

### భక్తిపూర్వకంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా

# తృతీయ ఆరాధనోత్సవాలు

నెల్లూరు బాలాజీనగర్‌లోని శ్రీ సత్యసాయి సేవాసమితి అధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా తృతీయ ఆరాధనోత్సవాలు వివిధ ప్రదేశాలలో గతనెల 24 నుంచి మే నెల 6వతేదీ వరకు ఘనంగా జరిగాయి. 24న మినీబైపాస్‌లోని గోమతినగర్‌లో గల సాయిహృదయ నిలయంలో ఏకాదశ రుద్రాభిషేకం, సాయంత్రం 7గంటల వరకు భజన, మధ్యాహ్నం 12గంటలకు పారాయణసేవ పేరుతో ఆత్మకూరు బస్టాండు దగ్గర సత్యసాయి వేసవి చలివేంద్రలు నిర్వహించారు. 25న సరోజినిదేవి రోడ్డులో లక్ష్మి సహస్రనామం, లక్షమల్లెలపూజ, 26న బాలాజీనగర్‌లోని చక్రసహితసాయి నిలయంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం జరిగాయి. 28వతేదీ ఫత్తేఖాన్‌పేటలో ప్రవీణమ్మ సౌజన్యంతో సామూహిక సాయిగాయత్రి పారాయణం, 29న బాలాజీనగర్ పుట్టవీధిలో సరోజనమ్మ ఆధ్వర్యంలో సామూహిక లలిత సహస్రనామ పారాయణం 30న ఏసినగర్ గౌడ హాస్టల్ కూడలిలో భారతి నేతృత్వంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, మే 1వతేదీ మినీబైపాస్ గోమతి నగర్‌లోగల సాయిహృదయ నిలయంలో సత్యసాయి సహస్రనామపూజ, పాదుకాపూజ తండ్రులార్చన కార్యక్రమాలు నిర్వహించారు. 2వతేదీ బాలాజీనగర్ శ్రీ సత్యసాయి సేవాసమితి నిర్వహణలో ప్రత్యేక భజన, సత్సంగం, 3వతేదీ పల్లకీసేవ, 4న నరసింహకొండలోని శ్రీ షిరిడీసాయి మందిరం దగ్గర గ్రామ సేవాకార్యక్రమం, 5వతేదీ వృద్ధులకు పాదుకాపూజ, 6న బాలాజీనగర్‌లోని శ్రీ చక్ర సహిత సాయినిలయంలో ఈశ్వరాంబ ఆరాధనోత్సవం, బాలవికాస్ బాల బాలికలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ ఉత్సవాలు దిగ్విజయంగా ముగిసాయి. నిరంతరం "నరుని సేవే - నారాయణసేవ - జనులసేవే జనార్ధనసేవ" అనే నినాదంతో శ్రీ సత్యసాయి సేవాసమితి కన్వీనర్ కె.శే,గిరిరావు నేతృత్వంలో ప్రతిరోజు 14మంది వృద్ధులకు భోజనం, మహిళలకు స్వయం ఉపాధి కల్పించే దిశలో ఉచితంగా టైలరింగ్ నేర్పడం మొదలగు సేవా కార్యక్రమాలు చేస్తుండడం విశేషం.

# జగద్గురు ఆదిశంకర జయంత్సుత్సవాలు

నెల్లూరు ట్రంకురోడ్డులోని తిప్పరాజువారిసత్రం కల్యాణసదన్‌లో ఈనెల 5న జగద్గురు ఆదిశంకర జయంతి ఉత్సవాల్లో భాగంగా రాజమండ్రి వాస్తవ్యులు డాక్టర్ ప్రభల సుబ్రహ్మణ్యశర్మ "అద్వైతము-సుగుణగోపాసన" గురించి వివరించారు. ఉదయం వేదపండితులు మహాన్యాసపూర్వక ఏకాదశ పూర్ణ రుద్రాభిషేకములు శాస్త్రోక్తంగా నిర్వహించి వేద పారాయణం, భాష్యప్రవచనములు ప్రవచించారు. కార్యక్రమాలను శ్రీ పినాకినీ విద్యాపీఠం అధ్యక్షులు స్వయంపాకుల శ్రీనివాసులు, కార్యదర్శి దూబగుంట ప్రభాకర్‌రావులు పర్యవేక్షించగా సిహెచ్ వెంకటలక్ష్మీ నరసింహం, డాక్టర్ ఎనమండ్ర నాదగేవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరే వారికి సరి!

వీరు వైద్యులేనా? "వైద్యో నారాయణోహరి" అన్నది ఆర్యోక్తి కాని నేటి వైద్యులు కొందరిలో నారాయణుడి స్వభావం కాకుండా నరరూప రాక్షస ప్రవృత్తి కనిపిస్తోంది. కనీస మానవత్వం లేకుండా పోతోంది. ఏదో ఒక రుగ్మతతో రోగి ఆసుపత్రికి వస్తే అందులో డిఎస్‌ఆర్ జిల్లా ప్రభుత్వ వైద్యశాల (పెద్దాసుపత్రి)కి వస్తే ప్రాథమిక వైద్యమన్నా చెయ్యకుండా ఆసుపత్రిలో చేర్చుకోవడానికి నిరాకరిస్తారా? వీళ్ళనేమనాలి? వైద్యులా, దున్నపోతులా! వివరాల్లోకి వెళితే కొడవలూరు మండలం కమ్మపాళెం నివాసి అయిన జి.తిరుపతమ్మ రక్తస్రావంతో గత మూడు నెలలుగా బాధపడుతూ ఈనెల 4న తీవ్రరక్తస్రావం అవుతుండడంతో 108అంబులెన్స్‌లో పెద్దాసుపత్రికి ఆమెను భర్త తీసుకువస్తే ఆసుపత్రిలో చేర్చుకోకపోగా, కనీసం ప్రాథమిక చికిత్స కూడా అందజేయలేదట. అక్కడ్నుంచి వెళ్ళిపొమ్మన్నారట! ఇదేమి చోద్యం! చేసేదేమీ లేక చివరికి జూబ్లీ ప్రసూతి వైద్యశాలలో చేర్పించడం జరిగిందని తెలిసింది. జూబ్లీ ఆసుపత్రి వైద్యులన్నా మనుషులనిపించుకున్నారు, సంతోషం!

### వైభవంగా

## కన్యకాపరమేశ్వరి జన్మదినోత్సవాలు

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి జన్మదినోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వాసవీదేవి ఈనెల 4న భవానీ అలంకారంలో 5వతేదీ గజలక్ష్మి అలంకారంలో దర్శనమివ్వగా ఆలయ పూజారులు సహస్రనామార్చన, విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు "దేవి వైభవము" గురించి వివరించారు. విశిష్టసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి భక్తిపారవశ్యంలో మునిగితేలారు. ఆలయకమిటీ ఛైర్మెన్ మునగా వెంకటేశ్వర్లు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఉభయకర్తలుగా కూరపాటి వరలక్ష్మి, చీదెళ్ళ అచ్యుత సత్యహరికుమార్, లక్ష్మీరాజ్యంలు వ్యవహరించారు.

### మే 14న కావలిలో

# అన్నమయ్య స్వరార్చన

అన్నమాచార్య 606వ జయంతి సందర్భంగా మే 14న కావలి పట్టణంలోని కలికిమల్లారెడ్డి భవన ప్రాంగణంలో సద్భావన సాధన ఆధ్యాత్మిక, సాంస్కృతిక చైతన్య సంస్థ ఆధ్వర్యంలో అష్టోత్తర శత సంకీర్తనలతో శ్రీవారికి స్వరార్చన జరుగుతుంది.

ఉదయం 6గంటలకు కచేరిమిట్టలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద నుండి సుప్రసిద్ధ శాస్త్రీయ సంగీత కళాకారులతో, శతాధిక గళాలతో నగర సంకీర్తన వేదిక వద్దకు చేరుతుంది.

ఈ స్వరార్చనలో పాల్గొనదలచిన గాయనీ గాయకులు ఈనెల 10వతేదీలోపు వివరాలకు సెల్‌నెం.94916 88037లో సంప్రదించగలరు.

SRI BHARATH BUILDERS 25 Years 1989 2014 SBB
BUILDING YOUR DREAMS

రజతోత్సవ శుభాకాంక్షలు

నిర్మాణ రంగంలో నమ్మకాన్ని చూరగొంటూ,
నాణ్యతకు మారుపేరుగా నిలుస్తూ,
నెల్లూరుజిల్లాలో కట్టుబడి రంగానికి వన్నె తెస్తున్న

శ్రీ భారత్ బిల్డర్స్

రజతోత్సవం సందర్భంగా సంస్థ అధినేతలు
T.V.S.చలపతిరావు - A.శ్రీధర్ గార్లకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

NCL GROUP alltek DIVISION
Branch Office: Gummidala Traders, D.No.9/744, G.V.R.Towers, Santhapet, Nellore. Ph: 0861 - 2327134.
O.P.Murali, Area Sales Executive
98492 82406

# కళ్యాణ వైభవం...!



పెదపుత్తేడు వాస్తవ్యులు పెనుమల్లి వెంకురెడ్డి - సుదర్శనమ్మల మనుమడు, పెనుమల్లి తిరుమల శ్రీనివాసులురెడ్డి - శారదల కుమారుడు **వినీత్‌కుమార్‌రెడ్డి - వాగ్దేవి** (లేబూరు వాస్తవ్యులు పి.విజయకుమార్‌రెడ్డి - అన్నపూర్ణల కుమార్తె)ల కల్యాణం ఇటీవల నెల్లూరులోని కెజికె కల్యాణ మండపంలో వైభవంగా జరిగాయి. వధూవరులకు 'లాయర్' శుభాకాంక్షలు.

# రాజ్యం రాజన్న వైపే...!

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేయబోతుంది. అది కూడా అత్తెసురు మెజార్టీతో కాదు, భారీ మెజార్టీతో! ఆంధ్రప్రదేశ్‌లోని 25లోక్‌సభ, 175అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 7వ తేదీన పోలింగ్ ముగిసింది. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దాదాపు 80శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్‌లో 84శాతంతో గుంటూరుజిల్లా అగ్రస్థానంలో నిలిచింది. 73శాతంతో విశాఖ, నెల్లూరుజిల్లాలు చివరన నిలిచాయి. ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచడానికి ఎన్నికల కమీషన్ తీసుకున్న చర్యలు సత్ఫలితాలనిచ్చాయనే చెప్పవచ్చు.

ఇక పోలింగ్ సరళిని పరిశీలిస్తే ఓటర్లు దివంగత మహానేత వై.యస్.రాజశేఖర్‌రెడ్డికే మళ్ళీ ఎక్కువుగా ఓట్లు వేసారని చెప్పవచ్చు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్, పింఛన్‌లు, 108అంబులెన్స్, ఉచిత విద్యుత్ వంటివి ఓటర్లపై గణనీయమైన ప్రభావం చూపాయి. వైకాపాకు అన్ని వర్గాల ప్రజల ఓట్లు వచ్చేలా చేసాయి. నాలుగుశాతం రిజర్వేషన్లు ముస్లింలను వైకాపాకు తిరుగులేని ఓటుబ్యాంకుగా చేసాయి. ఇక క్రిస్టియన్‌లైతే మతపరంగా అభిమానం చూపారు. బ్రాహ్మణ, వైశ్య, కమ్మ సామాజికవర్గాలు 80శాతం మంది తెలుగుదేశం వైపే మొగ్గుచూపారు. బి.సి వర్గాలు కూడా కొన్ని కులాల వారు తప్పితే వైకాపానే ఆదరించారు. అలాగే రాష్ట్ర విభజన అంశం కూడా ఈ ఎన్నికలపై ప్రధాన ప్రభావం చూపింది. విభజనకు కారణమైన కాంగ్రెస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేసారు. అలాగే విభజనకు మద్దతుగా లేఖ ఇచ్చిన చంద్రబాబును కూడా జనం దోషిగానే చూసారు. విభజన బిల్లుకు మద్దతు పలికిన బీజేపీతో చంద్రబాబు జతకట్టడం కూడా తెలుగుదేశంకు భారీ నష్టాన్నే మిగిల్చింది. బీజేపీతో పొత్తువల్ల మైనార్టీలు ఆ పార్టీకి పూర్తిగా దూరమయ్యారు.

ఇక ప్రచారంలో చూసుకుంటే జగన్ ఎక్కడా తగ్గలేదు. కురుక్షేత్రంలో అభిమన్యుడిలా ఒంటరి పోరాటమే చేసాడు. వైకాపాకు జగన్‌తోపాటు ఆయన తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిలలే స్టార్ క్యాంపెయినర్లుగా మారి జగన్‌కు సహకరించారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీలు జగన్‌పై మూకుమ్మడి దాడి చేయడం, కొన్ని మీడియా శక్తులతో పాటు, కాంగ్రెస్, జైసమైక్యాంధ్ర వంటి శక్తులు కూడా వారితో చేతులు కలపడం జగన్‌పై ప్రజలలో సానుభూతిని పెంచింది. వైకాపాను స్థాపించినప్పటి నుండి జగన్ నిరంతరం ప్రజల్లోనే గడుపుతూ వచ్చాడు. కాంగ్రెస్ కక్షసాధింపుతో 16నెలలు జైలులో వున్నా, పార్టీ ఊపు ఏ మాత్రం తగ్గకుండా తన తల్లిని, చెల్లిని జనంలోకి పంపాడు. ఇక ఏడాది క్రితమే సమన్వయకర్తల రూపంలో నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించి టిక్కెట్ల కేటాయింపులో ఎటువంటి సమస్యలు రాకుండా చేసుకున్నాడు.

జగన్ పక్కా ఎలక్షన్ ప్లాన్ చేసుకున్నాడు. జగన్ ఆలోచన, పనితీరు ముందు చంద్రబాబు సుదీర్ఘ రాజకీయానుభవం కూడా వెలవెలబోయింది. ఇప్పటికే రెండుసార్లు అధికారానికి దూరమై, ఈ ఎన్నికల్లోనన్నా అధికారాన్ని దక్కించుకోవడానికి సర్వశక్తులూ ఒడ్డి పోరాడిన చంద్రబాబుకు ఆ అధికారం కలగానే మిగలనుంది.

రాష్ట్రంలో 115 - 125 సీట్లతో జగన్ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ఇంటలిజెన్స్ నివేదికలు కూడా ఢిల్లీకి వెళ్లాయని తెలుస్తుంది. లోక్‌సభలో 18 - 21 మధ్య సీట్లు సాధించి కేంద్రంలోనూ జగన్ కీలకభూమిక పోషించబోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏవో అద్భుతాలు జరిగితే తప్పితే సీమాంధ్రలో జగన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని రాజకీయ పండితుల అంచనా. 16వ తేదీ మధ్యాహ్నం కల్లా ఈ వాస్తవాలు ప్రజలమధ్యకు రానున్నాయి.

# శ్రీధర్‌రెడ్డిని గెలిపించండి

## -- ఆర్.యస్.ఆర్ ఇంటింటి ప్రచారం --



వనంతోపు, కొండాయపాళెం, భక్తవత్సలనగర్, ఇస్కాన్‌సిటీలలో ఇంటింటికీ తిరిగి వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థిని గెలిపించండంటూ అభ్యర్థించాడు ఆర్.యస్.ఆర్. ఆయన ఇటీవల నెల్లూరు యం.పిగా వై.యస్.ఆర్.పార్టీ పక్షాన బరిలోవున్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి సమక్షంలో వందలాది మంది కార్యకర్తల నడుమ పార్టీలోకి వచ్చాడు. వాస్తవానికి ఆ కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీధర్ పాల్గొనలేదు. అయినప్పటికీ ఆర్.యస్.ఆర్ గడపగడపకీ తిరిగి శ్రీధరన్నని అత్యధిక మెజారిటీతో గెలిపించండని ప్రాధేయపడడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

వై.యస్.ఆర్. అన్నా, ఆయన ఆశయాలన్నా తనకు ప్రాణమని, తనకు ఎన్ని కష్టాలొచ్చినా వైయస్ఆర్ పార్టీ బలపరచిన అభ్యర్థుల విజయానికే తాను కృషి చేస్తానని ఆర్.శ్రీనివాసరావు చెప్పడం గమనార్హం. శ్రీనివాస్ లాంటి వారి కోరిక ఫలించి కోటంరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలని ఆశిద్దాం.

# క్లీన్ స్వీప్?

(మొదటిపేజీ తరువాయి)

చూపకపోవడంతో ఇక్కడా వైకాపాకు భారీ మెజార్టీ రానుంది. సూళ్లూరుపేట, గూడూరు, కోవూరు, సర్వేపల్లి ఓ మోస్తరు మెజార్టీతోనూ, నెల్లూరునగరం, ఉదయగిరి, వెంకటగిరి, కావలిలలో కొద్దిపాటి మెజార్టీలతోనూ వైకాపా అభ్యర్థులు గెలిచే అవకాశాలున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీకి అత్యధిక స్థానాలు అందించే జిల్లాల్లో కడపతో పాటు నెల్లూరు జిల్లా కూడా ఉండబోతుందని వైకాపా వర్గాల అంచనా.

## మే 10న...

# శ్రీ భారత్ బిల్డర్స్ పాతికేళ్ల సంబరం

1989లోనే తాము భారత్ నిర్మాణానికి సారథులమౌతాం, నవశకానికి వారధులమౌతాం అంటూ శ్రీ భారత్ బిల్డర్స్ పేర బిల్డింగ్ ప్లానింగ్ అండ్ డిజైనింగ్ సంస్థను ప్రారంభించిన టి.వి.యస్.చలపతిరావు, ఏ.శ్రీధర్‌లు మే 10వతేదీన పాతికేళ్ళ పండుగను జరుపుకోబోతున్నారు.

రెండున్నర దశాబ్దాల క్రితం ఇళ్ళు కట్టాలంటే ఆర్కిటెక్ట్‌లకు కరువుండేది. ఆ సమయంలో కొత్తగా ఇల్లు కట్టుకునే వారికి ఆశాదీపంలా శ్రీ భారత్ బిల్డర్స్‌ని ఈ యువకులు ప్రారంభించారు. అప్పట్లో కొంతమంది పెద్దల ఆశీస్సులతో ప్రారంభమైన ఈ సంస్థ నేడు పెద్దస్థాయికి చేరింది. 1992లో రాధా మాధవ్ సినిమాహాళ్ళకు తోడుగా డేగా రాంగోపాలరెడ్డి నిర్మించిన "గోపిక" థియేటర్ నిర్మాణానికి భారత్ బిల్డర్స్ సారథ్యం వహించడం ఒక సంచలనమయ్యింది. అంతే కాకుండా మద్రాసు "పామ్‌గ్రోవ్" హోటల్లో వున్న విధంగా నెల్లూరు టౌన్‌హాల్ వెనుక వైపున ఓపన్ ఎయిర్ ఆడిటోరియంను కూడా భారత్ బిల్డర్స్ తమ నేతృత్వంలో నిర్మించింది.

మారుతున్న కాలంతో పాటు నేటి సమాజానికి, నేటి జనావళికి అవసరమైన రీతిలో తమని తామే మార్చుకుంటూ భవన నిర్మాతల అభిరుచులకు అనుగుణంగా వారికి కావలసిన హంగులను కూర్చడంలో భారత్ బిల్డర్స్ ముందంజలో వుంది.

ఇండిపెండెంట్ ఇల్లు దగ్గర నుండి అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లతో పాటు షాపింగ్ మాల్స్ వంటి అతి భారీ నిర్మాణాల వరకు కూడా సంస్థ సారథులు నిర్మాణ సారథ్యం వహించి అందరి మన్ననలను అందుకుంటున్నారు. మే 10వతేదీన 25సంవత్సరాలు పూర్తి చేసుకొంటున్న సందర్భంగా సంస్థ ప్రారంభ సమయంలో తమను చేరదీసి ఆదరించి, వెన్నుతట్టి ప్రోత్సహించి ముందుకు నడిపించిన వారిని సత్కరించనున్నారు.

తమ ప్రతిభా ప్రావీణ్యాలను ప్రదర్శిస్తూ మహానగరాలకు దీటుగా భవననిర్మాణాలకు రూపకల్పన చేస్తూ సొంత ఇంటి కలలు కనే వారి కోరికలు వారి ఆశయాల మేరకు నెరవేరుస్తూ ప్రగతిపథంలో పయనిస్తున్న శ్రీ భారత్ బిల్డర్స్‌కి, సంస్థ వ్యవస్థాపక సారథులు శ్రీధర్, చలపతిరావులకు "లాయర్" శుభాకాంక్షలు.

# భారీగా క్రాస్ ఓటు

(మొదటిపేజీ తరువాయి)

నెల్లూరు నగరం, నెల్లూరు రూరల్, కోవూరు, కావలి నియోజకవర్గాలలో భారీగా క్రాస్‌ఓటింగ్ జరిగినట్లు తెలుస్తుంది. నెల్లూరునగరం, రూరల్ నియోజకవర్గాలలో ఒక ఓటు ఆదాల, ఒక ఓటు జగన్‌కు అనే ప్రచారం ఎక్కువుగా సాగింది. నెల్లూరురూరల్ సీటును బీజేపీకి ఇవ్వడంతో తెలుగుదేశం లోక్‌సభ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఇక్కడ ప్రత్యేకంగా ప్రచారం చేసుకున్నారు. నెల్లూరురూరల్ పరిధిలోని గ్రామాలలో కూడా అసెంబ్లీ ఓటు జగన్‌కు, పార్లమెంటు ఓటు ఆదాల ప్రభాకర్‌రెడ్డికి వేసిన వాతావరణం కనిపించింది. ఎంపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి వ్యక్తిగత సంబంధాలు, బంధుత్వాలు కూడా ఇక్కడ పనిచేసాయి. నెల్లూరురూరల్, నగరం నియోజకవర్గాలలో బీజేపీకి, తెలుగుదేశంకు అసెంబ్లీలో ఓట్లేసిన వాళ్లు లోక్‌సభలో ఆదాలకే వేసారు. అలాగే వైసిపికి, కాంగ్రెస్‌కు, సీపీఎంకు, జైసమైక్యాంధ్ర, ఇతర గుర్తులకు అసెంబ్లీ ఓటేసినవాళ్లు లోక్‌సభలో ఎక్కువుగా ఆదాల ప్రభాకర్‌రెడ్డికే ఓటేసారు. అయితే ముస్లింలు మాత్రం ఎక్కువుగా లోక్‌సభలో వైసిపికే ఓట్లేయడం గమనార్హం.

లోక్‌సభకు వచ్చే సరికి సిటింగ్ ఎంపీగా మేకపాటి రాజమోహన్‌రెడ్డిపై వున్న వ్యతిరేకత ప్రభావం చూపింది. అదే సమయంలో యువకులు, విద్యావంతులపై కొంత మోడీ ప్రభావం పనిచేసి పార్లమెంటు ఓట్లు మాత్రం ఆదాలకే వేసారు. వైసిపికి భారీ మెజార్టీ రావచ్చునుకుంటున్న ఆత్మకూరు నియోజకవర్గంలో కూడా లోక్‌సభకు మాత్రం అంత మెజార్టీ రాదనేది అంచనా! ఆత్మకూరు, ఉదయగిరి, కందుకూరు నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఓటర్లు కూడా లోక్‌సభకు ఆదాలకే వేసారని వినికిడి, నెల్లూరురూరల్, నగరం, కోవూరు, కావలి, కందుకూరు నియోజకవర్గాలలో క్రాస్ ఓటింగ్ లక్షకు దాటితే మాత్రం మేకపాటి గెలుపు డౌటే! పైకి కనిపించినంతగా లేకపోతే కొద్ది మెజార్టీతోనైనా బయటపడే అవకాశముంది.

## కాలధర్మం

# జక్కా రామ్‌మోహన్‌రెడ్డి



స్నేహశీలి, సౌమ్యుడు జక్కా రామ్‌మోహన్‌రెడ్డి తన 49వయేట మే 6వతేదీ మంగళవారం ఉదయం హైదరాబాదులోని తన స్వగృహంలో కన్నుమూశాడు. ప్రజల కష్టాలు తీర్చే నాయకుడిగా నెల్లూరీయుల గుండెల్లో ఉదయించిన సూర్యుడిగా అందరూ చెప్పుకునే నెల్లూరు మాజీశాసనసభ్యుడు జె.కె.రెడ్డి, సులోచనమ్మలకు రామ్‌మోహన్ పెద్దకుమారుడు, గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతుండిన రామ్‌మోహన్ 6వతేదీ తెల్లవారుఝామున అకస్మాత్తుగా కన్నుమూశాడు.

తండ్రిలాగే రామ్‌మోహన్‌కి కూడ స్నేహసంబంధాలు ఎక్కువ. స్పందించే హృదయం ఆయనది. తనకు లేకపోయినా ఫరవాలేదు ప్రక్కవాడిని ఆదుకోవాలన్న మనస్తత్వం ఆయనది. కోట్లు కుమ్మరించినా పొందలేని స్నేహతులని ఆయన సొంతం చేసుకున్నాడు. బుధవారం 7వతేదీ జరిగిన ఆయన అంత్యక్రియలలో అశేష సంఖ్యలో జె.కె.రెడ్డి అభిమానులు రామ్‌మోహన్ ఆప్తులు పాల్గొని నివాళులర్పించారు.

రామ్‌మోహన్‌రెడ్డికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె వున్నారు. మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి తమ్ముడు నల్లారి కిషోర్‌రెడ్డికి రామ్‌మోహన్ తోడల్లుడు. జె.కె.రెడ్డి వంటి మంచి మనిషికి దేవుడు తీరని అన్యాయం చేశాడు. జె.కె.రెడ్డి తల్లి కామేశ్వరమ్మ మనస్సుకు 94యేళ్ళ వయస్సులో కలిగిన అతిపెద్ద కష్టం ఇది. ప్రజాసేవ కోసం పరితపించే జక్కా కుటుంబానికి భగవంతుడు నిత్యం ఎన్నో విషమపరీక్షలు పెడుతూనే వున్నాడు. విషాద సంఘటనలు మిగులుస్తూనే వున్నాడు. ఆ మంచి కుటుంబానికి ఇక ముందైనా అంతా మంచే జరగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలుపుతోంది "లాయర్".



# గూడూరు డివిజన్ వార్తలు

ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో...

## గూడూరు విద్యార్థుల ప్రతిభ



పుచ్చా వైష్ణవికి ఆనందంతో స్వీటు తినిపిస్తున్న తల్లిదండ్రులు

ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో గూడూరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గూడూరు సాయిబాబా మందిరంలో పూజారిగా పనిచేస్తున్న శ్రీనివాసమూర్తి, శైలజల కుమార్తె గూడూరు నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థిని పుచ్చా వైష్ణవి ఎంపీసీలో 987మార్కులుతో స్టేట్‌లో 7వస్థానం, జిల్లాలో 2వస్థానం, గూడూరు డివిజన్‌లో 1వ స్థానం సాధించింది. ఎస్.అమృత 980మార్కులు సాధించినట్లు జోనల్ ఇన్‌చార్జి నారాయణ జూనియర్ కాలేజీ హజరత్‌నాయుడు, ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. కాగా సీనియర్ ఇంటర్ ఫలితాలలో గూడూరు బాలాజీ జూనియర్ కళాశాల విద్యార్థిని బి.ప్రవీణ బైపీసీలో 962మార్కులు, టి.శ్రీలేఖ 928మార్కులు, ఎంపీసీలో ఎం.రూప 952మార్కులు, సీఈసీలో ఎన్.గీత 834, ఎల్.మాధవి 828, ఎం.రోహిణి 825 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు.

రెడ్ సంస్థ ఆధ్వర్యంలో...

## వికలాంగులకు ఫలసరుకులు పంపిణీ



వికలాంగులకు ఫలసరుకుల పంపిణీ

గూడూరులోని కృష్ణమందిరంలో సోమవారంనాడు రెడ్ సంస్థ ఆధ్వర్యాన వికలాంగులకు ఫలసరుకులను పంపిణీ చేశారు. తాళమ్మ ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు జానా శివయ్య సంస్థ అధ్యక్ష, కోశాధికారులు జానా సుధీర్, రాజ్‌పురోహిత్, రాజేష్, ఉపాధ్యక్షుడు రామలింగం సభ్యులు వినోద్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక ఉపనయనాలు

గూడూరు పట్టణంలోని మినర్వా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఆదివారం గాయత్రి సేవా సమితి ఆధ్వర్యాన బ్రాహ్మణులకు సామూహిక ఉచిత ఉపనయనాలు చేశారు. సమీప ప్రాంతాల నుంచి పలువురు తరలివచ్చారు. సమితి అధ్యక్షులు బి.వి.శివప్రసాద్, సభ్యులు రామకృష్ణమూర్తి, కృష్ణ కుమార్‌శర్మ, నారాయణశర్మ, ఫణికుమార్, చంద్రశేఖర్, బాలు పాల్గొన్నారు.

## వాములమిట్టలో అంధకారం

గూడూరు పట్టణంలోని వాములమిట్టలో పదిరోజుల నుంచి వీధి దీపాలు వెలగడం లేదని అక్కడి ప్రజలు వాపోతున్నారు. దీంతో ఆ ప్రాంతంలో రాత్రిళ్లు అంధకారం నెలకొంటోంది. పట్టణ శివారు ప్రాంతం కావడంతో ఇక్కడ నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయాల్లో వీధి దీపాలు లేకపోవడంతో విషసర్పాలు ఇళ్లల్లోకి వస్తున్నాయని ఆ ప్రాంత ప్రజానీకం అంటున్నారు.

వెంటనే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని ఆ ప్రాంతంలో వీధి దీపాలు వెలిగేటట్లు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజానీకం కోరుచున్నారు.

షాదీమంజిల్‌లో

## ఉచిత సామూహిక ఖత్నాలు

గూడూరు షాదీమంజిల్‌లో ఆదివారం పేద ముస్లిం పిల్లలకు ఉచిత సామూహిక ఖత్నాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహ్మదీయన్ వెల్ఫేర్ నెట్‌వర్క్ ద్వారా చేపడుతున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు షేక్ రియాజ్‌అహ్మద్ తెలిపారు. కోవూరు వైద్యులు మహబూబ్ బాషా 120మంది పిల్లలకు ఉచిత ఖత్నాలను చేసి పౌష్టికాహారం అందజేసినట్లు తెలిపారు. షేక్ రియాజ్ అహ్మద్, ఇస్మాయిల్, కరిముల్లా, అనీస్‌అహ్మద్, యూసఫ్, నాజర్, రఫీరావూస్, నజీమ్, మున్వర్ బాషా, మహబూబ్‌బాషా, బషీర్, నూరుల్లా, ఖాలేషా, డాక్టర్ సిద్ధిక్ పాల్గొన్నారు.

## కేంద్రంలో వైఎస్సార్సీపీ కీలకపాత్ర

-- మాజీ డీజీపీ దినేష్‌రెడ్డి --

నెల్లూరు మాగుంటలేఅవుట్‌లోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఈనెల 4న నెల్లూరుజిల్లాకు చెందిన విశ్రాంత డీజీపీ, వైఎస్సార్సీపీ మాల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి వేణుంబాక దినేష్‌రెడ్డి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పదవికోసం పడరాని పాట్లు పడుతూ అమలుకు నోచుకోని హామీలను ఇచ్చేస్తున్నారని, ఒకప్పుడు వ్యవసాయం దండగ అన్న పెద్ద మనిషి ఇప్పుడు రైతులకు రుణమాఫీచేసి ఉచిత విద్యుత్ ఇస్తాననడం విడ్డూరంగా వుందన్నారు. అన్నీ ఫ్రీ అని చెప్పే బాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు విశ్వసనీయతకే ఓటేస్తారని, వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి ఆ లక్షణాన్ని పుణికిపుచ్చుకున్న జగన్‌కే పట్టం కడతారన్నారు. ఈనెల 7న జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే విలువైన తీర్పుతో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలంగాణలో సైతం వైఎస్సార్సీపీ జెండా రెపరెపలాడుతుందని, మొత్తంమ్మీద 25ఎంపీస్థానాలు సాధించి కేంద్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తుందన్నారు.

రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్సేతర ప్రభుత్వానికి మద్దతు ఇస్తామన్నారు. సమావేశంలో వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు మేరిగ మురళీధర్, నేతలు అనిల్‌కుమార్, సూర్యప్రకాష్‌రెడ్డి, పాండురంగారెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 21వ శతాబ్దం అదృష్టవంతులు







***అదృష్టం కలిసొస్తే ఆకు కూడా చాకులాగా పదును తేలుతుంది. దరిద్రం నెత్తికెక్కితే చాకు కూడా ఆకులాగా ముడుచుకుపోతుంది. రాజకీయాల్లో నాయకుల శ్రమ ఎంత ఉన్నా అప్పడప్పుడు అదృష్టం కూడా దానికి తోడైతేనే ఫలితాలు వస్తుంటాయి.***

రాజకీయాల్లో ఇలాంటి అదృష్టవంతులు కొందరుంటారు. వారిలో మన జిల్లాకు చెందిన మేకపాటి సోదరులను అగ్రభాగాన నిలపవచ్చు. వ్యక్తిగతంగా వారి మీద వ్యతిరేకత ఉన్నా, సొంతంగా బలమైన ఓటుబ్యాంకు లేకపోయినా వరుసగా విజయాలు సాధించడం వారి అదృష్టమనే చెప్పుకోవాలి. మొన్నటి వరకు వై.యస్., ఆ తర్వాత జగన్ వారి పాలిట అదృష్ట దేవుళ్లని చెప్పుకోవాలి. 2004లో నరసారావుపేట పార్లమెంటు నుండి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉదయగిరి అసెంబ్లీ నుండి మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కేవలం వై.యస్. ప్రభంజనంలో గెలిచారు. 2009ఎన్నికల్లోనూ ఈ సోదరులిద్దరూ నెల్లూరు పార్లమెంటు, ఉదయగిరి అసెంబ్లీ నుండి గెలిచారు. ఆరోజు వై.యస్. పరిపాలనా ప్రభావంతో ఈ గెలుపు సాధించారు. వై.యస్. మరణానంతరం మేకపాటి సోదరులు జగన్ వైపు వెళ్లారు. జగన్ స్థాపించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా పోవడమే వారికి ఈరోజు మంచిదైంది. అదే జగన్ వైపు పోకుండా కాంగ్రెస్‌లోనే ఉండుంటే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తే డిపాజిట్లు కూడా దక్కేవికావు. జగన్ ప్రభంజనంలోనే 2012లో జరిగిన ఉపఎన్నికల్లో నెల్లూరు లోక్‌సభ నుండి మేకపాటి రాజమోహన్‌రెడ్డి దాదాపు 3లక్షల మెజార్టీతో, ఉదయగిరి అసెంబ్లీ నుండి మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి 30వేల మెజార్టీతో గెలిచారు. ఆ ఎన్నికల్లో వీళ్లకు పెద్దగా డబ్బు ఖర్చు కాలేదు.

ఇక ఇప్పుడు ఎన్నికలు చూస్తే ముగ్గురికి టిక్కెట్లు వచ్చాయి. ముగ్గురూ జగన్ గాలి ఆధారంగానే పోటీ పడుతున్నారు. మేకపాటి రాజమోహన్‌రెడ్డికి ఈసారి అదృష్టం జగన్ గాలితో పాటు తెలుగుదేశం అభ్యర్థుల ఎంపిక లోపాలతో కలిసొచ్చింది. నెల్లూరురూరల్ బీజేపీ కివ్వడం, ఆత్మకూరులో తెలుగుదేశం బలమైన అభ్యర్థిని నిలబెట్ట లేకపోవడం మేకపాటికి వరమనుకోవాలి. ఈ రెండు చోట్లా బలమైన అభ్యర్థులు పడి వుంటే మేకపాటికి సినిమా కనిపించేది.

కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు పుడతారంటారు, మేకపాటి గౌతంరెడ్డి విషయంలో అది నిజమైంది. రాజకీయాలలో దరిద్రం, అదృష్టం ప్రభావాలు ఆత్మకూరు నియోజకవర్గంలో కనిపిస్తాయి. ఎమ్మెల్యేగా, మంత్రిగా 5ఏళ్ల పాటు ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఆనం రామనారాయణరెడ్డి చేసిన కృషిని ఎవరూ కాదనలేరు. అభివృద్ధినే ఆధారంగా చేసుకుంటే ఇక్కడ ఇంకోసారి ఆనం రామనారాయణరెడ్డే గెలవాలి. కాని విభజన రూపంలో ఆయనకు దరిద్రం పట్టింది. రాష్ట్ర విభజనతో కాంగ్రెస్‌పార్టీ అంటేనే జనాల్లో వైరాగ్యం వచ్చింది. సరే కాంగ్రెస్‌ను పక్కనపెట్టేసి, ఆనంను వ్యక్తిగతంగా చూడాలనుకున్నారు ఓ దశలో నియోజకవర్గ ప్రజలు. అయితే ఆనం రామనారాయణరెడ్డి చేజేతులా చేసిన పొరపాట్లు ఈ ఎన్నికల్లో ఆయనకే శాపంగా మారాయి. మొన్న మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను ఆయన తనకేమీ పట్టనట్లు వదిలేసాడు. అభ్యర్థుల గురించి పట్టించుకోలేదు. దాంతో అప్పటివరకు ఆనం వెనుక బలంగా వున్న కేడర్ అంతా కూడా చెల్లాచెదురైంది. ఎవరి దారి వాళ్లు చూసుకున్నారు. అదే ఆనం రామనారాయణరెడ్డి స్థానిక ఎన్నికలలో గట్టిగా నిలబడి, కేడర్‌కు ఆర్థికంగా ఆసరా ఇచ్చి ఉంటే ఈరోజు ఆత్మకూరులో గౌతంరెడ్డి గింగరాలు తిరుగుండేవాడు.

ఉదయగిరిలోనూ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి తీవ్ర వ్యతిరేకత ఉంది. ఇక జగన్ ముఖం చూసి మేకపాటికి ఓటేయాల్సి వచ్చిందని చాలామంది బాధపడుతూనే ఓట్లేయడం గమనార్హం. అయితే జనాలు తిట్టుకుంటూ కూడా వాళ్లకే ఓట్లు వేస్తున్నారంటే... అది వాళ్ల అదృష్టమేననుకోవాలి. ఈ నెల 16న వీరి అదృష్టం ఏ లెవల్లో వుందో తేలనుంది.


రజతోత్సవ శుభాకాంక్షలు

Sri Bharath Builders 25 Years 1989 2014 SBB BUILDING YOUR DREAMS

పాతికేళ్ళ నిర్మాణరంగ ప్రస్థానంలో
అనేక ప్రయోగాత్మక ప్రాజెక్టులను చేపట్టి సంచలనాలకు కారకులైన
యువభవన రూపశిల్పులు
శ్రీ భారత్ బిల్డర్స్
సారధులు
T.V.S.చలపతిరావు - A.శ్రీధర్ గార్లకు
రజతోత్సవ శుభాకాంక్షలు.

Finolex Cables Limited | HAVELLS | legrand
SHRI SAIRAM PIPE TRADERS
No.6, Municipal Buildings, Subedarpet Road, Nellore - 524 001.
Phone: 0861 - 2337864, Cell: 9347100504.



Sri Bharath Builders 25 Years 1989 2014 SBB BUILDING YOUR DREAMS

సిల్వర్‌జూబ్లీ శుభాకాంక్షలు

నిర్మాణ రంగంలో నమ్మకానికి చిరునామాగా ఉంటూ
అందరి అభిమానాన్ని చూరగొన్న
శ్రీ భారత్ బిల్డర్స్
రజతోత్సవం సందర్భంగా సంస్థ అధినేతలు
T.V.S. చలపతిరావు - A. శ్రీధర్ గార్లకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

S. Venkateswarlu
Mobile: 94403 84860
SS PROJECTS
Reg. Office: 27-1-273, Balaji Nagar, Nellore - 2.
e-mail: sura.ssprojects@gmail.com

## ఎవరి లెక్కలు వారివే..

# అందరిలో గెలుపు ధీమా!

### మాకు పది - వైసిపి | మాకు తొమ్మిది - దేశం

**ఎన్నికలు ముగిసాయి. అభ్యర్థులు అంచనాల్లో పడ్డారు. పోలింగ్‌బూత్‌ల వారీగా ఓట్ల వివరాలు రాబడుతున్నారు. ఏ బూత్‌లో ఎవరికెన్ని... ఏ గ్రామంలో ఎవరికెన్ని... ఏ మండలంలో ఎవరికెంత మెజార్టీ అనే లెక్కలు తీస్తూ, తమ గెలుపు ఖాయమని ఆత్మవిశ్వాసం పెంచుకుంటున్నారు. పెరిగిన పోలింగ్ శాతం కూడా తమకే అనుకూలమని ఎవరికి వాళ్లు అనుకూలంగా అన్వయించుకుంటున్నారు.**

వైకాపా అభ్యర్థులైతే జిల్లాలోని 10అసెంబ్లీ స్థానాలు గెలుస్తామని నూరుశాతం నమ్మకంతో ఉన్నారు. వారి నమ్మకమంతా కూడా జగన్ గాలి బలంగా తోలిందనేదే! కాబట్టే ఒక చోట ఓడిపోవడం, ఇంకోచోట గెలవడం అంటూ ఉండదని, అన్నీ గెలుస్తామంటున్నారు. ఎన్నికల సరళిలో జగన్ హవా కనిపించడంతో వారిలో నమ్మకం అమాంతం పెరిగిపోయింది. కాంగ్రెస్‌పార్టీలో చూస్తే ఏ ఒక్క స్థానంలో కూడా గెలుస్తుందనే ఆశ లేదు.

ఇక తెలుగుదేశం అభ్యర్థులు చూస్తే 9 నియోజకవర్గాలలో ఎవరి అంచనాలలో వాళ్లున్నారు. నెల్లూరురూరల్‌లో బీజేపీ పోటీ చేసింది. నరేంద్రమోడీ హవా పనిచేస్తే గెలుస్తామనేది వారి నమ్మకం. మొదటి నుండి గట్టిపోటీ వుందనుకున్న నియోజకవర్గాలలో నెల్లూరు నగరం ఒకటి. విద్యావంతులు, ఉన్నత, మధ్య తరగతి ప్రజలు చంద్రబాబు నాయకత్వం కోరుకుంటున్నారని, అలాగే వైశ్యులు, బ్రాహ్మణులు, కమ్మ సామాజికవర్గం తెలుగుదేశంకే మద్దతుగా నిలిచిందని, ముస్లింలలో కూడా చీలికవచ్చిందని, తక్కువ మెజార్టీతోనైనా గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలకు ముందు సర్వేపల్లిలో కాకాణి గెలుపు ఖాయమనే ప్రచారం ఉండింది. తెలుగుదేశం అభ్యర్థిగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దిగాక అక్కడ మార్పు వచ్చిందని, గట్టి పోటీనిచ్చామని, పొదలకూరు, మనుబోలు మండలాల్లో వైకాపాకు మెజార్టీ వచ్చినా వెంకటాచలం, ముత్తుకూరు, టి.పి.గూడూరు మండలాలలో మాకే మెజార్టీ వస్తుందని స్వల్ప మెజార్టీతోనైనా గెలుస్తామని సోమిరెడ్డి అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఉదయగిరిలో అయితే సిటింగ్ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మీద వ్యతిరేకత పనిచేసిందని, అలాగే డబ్బు ప్రభావం కూడా వుందని, తాము గెలుస్తామనే నమ్మకంతో తెలుగుదేశం నాయకులున్నారు. కావలి, వెంకటగిరి సిట్టింగ్ ఎమ్మెల్యేలు బీద మస్తాన్‌రావు, కురుగొండ్ల రామకృష్ణలు కూడా నియోజకవర్గంలో తమపై వ్యతిరేకత లేదని, తాము బాగా పనిచేసాము కాబట్టి ప్రజలు మళ్లీ తమనే గెలిపిస్తారని ఆశిస్తున్నారు. కోవూరులో తాను గెలుస్తానని తెలుగుదేశం అభ్యర్థి పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి గట్టి నమ్మకంతో ఉన్నాడు. ఆత్మకూరులో కాంగ్రెస్‌కు ఎవరు ఓట్లేయలేదని, వైసిపిని వ్యతిరేకించే ఓట్లన్నీ తనకే పడ్డాయని, తానూ గెలిచే అవకాశముందని టీడీపీ అభ్యర్థి గూటూరు కన్నబాబు నమ్మకం పెట్టుకోవడం కొసమెరుపు.



వేసవి సెలవుల సందర్భంగా నెల్లూరు ఏసి స్టేడియంలో చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న ఏసి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు


రజతోత్సవ శుభాకాంక్షలు
Sri Bharath Builders 25 Years 1989 2014 SBB BUILDING YOUR DREAMS
నిర్మాణ రంగంలో సంచలనాలకు సారధులుగా
పాతికేళ్ళ ప్రస్థానంలో ప్రయోగాత్మక ప్రాజెక్టులను చేపట్టిన
యువ భవన రూపశిల్పులు
శ్రీ భారత్ బిల్డర్స్
సంస్థ అధినేతలు T.V.S.చలపతిరావు - A.శ్రీధర్ గార్లకు
రజతోత్సవం సందర్భంగా మా శుభాకాంక్షలు.
POWER STEEL & CEMENTS
CEMENTS: Bharathi, Ultratech, Zuari, Maha Etc.,
STEEL: Vizag TMT Steel
D.No: 1025-5, Military Colony, Near LIC Office,
Dargamitta, G.N.T. Road, Nellore - 524 004.
Mobile: 8143214589, Phone: 0861 - 2330300.



ఆనందం-అభినందనీయం
రజతోత్సవ సంబరం
Sri Bharath Builders 25 Years 1989 2014 SBB BUILDING YOUR DREAMS
నిత్యం కొత్తదనం... నిరంతరం అధునాతనం అనే
నినాదంతో, గత పాతికేళ్లుగా నెల్లూరు నిర్మాణ రంగంలో
చెరగని ముద్రవేసుకుని
శ్రీ భారత్ బిల్డర్స్
ద్వారా నెల్లూరీయులకు సేవలందిస్తున్న
అనుభవజ్ఞులైన ఇంజనీర్స్ & ఆర్కిటెక్ట్స్
T.V.S. చలపతిరావు - A. శ్రీధర్ గార్లకు
అభినందనలు.. శుభాభినందనలు.
M. KEERTHI KIRAN REDDY
SREE MADHAVI HOMES
Cell: 98499 88555.



నాణ్యమైన నిర్మాణంతో, ఉన్నతమైన ప్రమాణాలతో
పాతికేళ్ళ ప్రయాణం పూర్తి చేసుకున్న
శ్రీ భారత్ బిల్డర్స్
అధినేతలు, యువసారధులు
T.V.S.చలపతిరావు - A.శ్రీధర్ గార్లకు
రజతోత్సవం సందర్భంగా అభినందనలు.
Sri Bharath Builders 25 Years 1989 2014 SBB BUILDING YOUR DREAMS
Srinivas Reddy. I Ravi Kumar Reddy. I
MAYUR GRANITES & MARBLES
Dealers in : Granites, Marbles, Tiles & Italian Marble.
Plot No.: 104, Near Narayana Concept School, Mini By-Pass Road, NELLORE.
9000 340099, 9000 101046




నివాళి...

కంటిచూపులాంటి
ఇంటిబిడ్డను కోల్పోయి
శోక సముద్రంలో వున్న
మా ఆత్మబంధువు
జె.కె.రెడ్డి గారికి
వారి కుటుంబసభ్యులకు
మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని
భగవంతుని ప్రార్థిస్తూ
మా నివాళులర్పిస్తున్నాము.

జక్కా రామ్‌మోహన్‌రెడ్డి
జననం: 09.09.1964 మరణం: 06.05.2014

Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.